www.vaarthavedhikasurya.com

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 78 | శుక్రవారం | 10, జనవరి 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

## వరంగల్ మహా నగరంగా ఎదిగేలా విమానాశ్రయానికి రూపకల్పన

**హైదరాబాద్‌ను ప్రతిబింబించేలా వరంగల్ అభివృద్ధి ప్రణాళికలు ఉండాలి : ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి**



హైదరాబాద్,జనవరి9,(వార్త వేదిక సూర్య): వరంగల్ మహా నగరంగా ఎదిగేలా విమానాశ్రయానికి రూపకల్పన చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సూచించారు. వరంగల్ (మామూనూరు) విమానాశ్రయ భూసేకరణ, ఇతర ప్రణాళికలపై ఐసీసీసీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గురువారం రాత్రి సమీక్ష నిర్వహించారు. దక్షిణ కొరియాతో పాటు పలు దేశాలు తమ పెట్టుబడులకు విమానాశ్రయాన్ని ప్రాధాన్యంగా ఎంచుకుంటున్నాయని, ఆయా దేశాల పెట్టుబడులు ఆకర్షించేలా వరంగల్ విమానాశ్రయం ఉండాలని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు. కొచ్చి విమానాశ్రయం

మిగతా 2లో..

## ఇది ముమ్మాటికి లొట్టపీసు కేసు

- ఆయన లొట్ట పీసు ముఖ్యమంత్రినే
- నోట్ల కట్టలతో దొరికిపోయిన దొంగలం మేము కాదు మేము
- నిన్ను ప్రజలు గుర్తు పట్టకపోతే మేమేమి చేయాలి?
- ఏసీబీ అడిగిన ప్రశ్నలనే అడిగింది
- విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వెళతా
- తెలంగాణ భవన్‌లో కార్యకర్తలను నిర్దేశించి మాట్లాడిన భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



హైదరాబాద్, జనవరి9, (వార్త వేదిక సూర్య): ఉదయం నుంచి సంఘీభావంగా నిలిచిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు. గత 10 సంవత్సరాలుగా అత్యంత నిబద్ధతతో, అవినీతి రహితంగా మంత్రిగా తన బాధ్యతలు నిర్వహించినట్లు ఏసీబీకి చెప్పినాను. ప్రశ్నలు అడిగే విషయంలో వారు కూడా ఇబ్బంది పడ్డారు. ఎందుకంటే కేసులో ఎలాంటి అవినీతి లేదు. ప్రపంచ దేశాలతో పోటీపడి తెచ్చిన ఫార్ములా ఈ రేసు హైదరాబాద్ నగరంలోని ఉండాలన్న ఉద్దేశంతో రేసును కొనసాగించాలని నిర్ణయం తీసుకున్నట్లు చెప్పాను. కేవలం హైదరాబాద్ నగర ప్రతిష్ట కోసం, తెలంగాణలో ఎలక్ట్రిక్ వాహనాలకు తయారీకి కేంద్రంగా మార్చాలన్న ఉద్దేశంతో నిర్ణయం చేసినట్లు చెప్పాను. ఇక్కడి నుంచి పోయిన కేసులు ఫార్ములా ఈ సంస్థ వద్ద ఉన్నాయని చెప్పాను, మరి అలాంటప్పుడు కేసు ఎక్కడ ఉందని అడిగాను. విచారణకు ఎన్నిసార్లు పిలిచినా వెళతాను.

రేవంత్ రెడ్డి చెప్పిన ప్రశ్నలు పట్టుకొని మళ్లీ పిలిస్తే మళ్లీ వెళతాను. అవినీతి లేని కేసులో అవినీతి గురించి అడిగే ప్రశ్న ఎక్కడిది? ఆ ఫైల్ ఎక్కడ పోయింది? ఈ ఫైల్ ఎక్కడ పోయింది అని అడిగారు? నేను మంత్రిగా నిర్ణయం

మిగతా 2లో..

## గ్రామ పంచాయతీ ఉద్యోగులకు ఇకపై నెల నెలా జీతాలు

- గ్రామ పంచాయతీల్లో 92,351 మంది ఉద్యోగులు
- ప్రతి నెలా రూ. 116 కోట్లు జీతాలు



హైదరాబాద్,జనవరి9, (వార్త వేదిక సూర్య): రాష్ట్రంలోని గ్రామ పంచాయతీ లలో పని చేస్తున్న ఉద్యోగుల జీతాలను ప్రభుత్వ ఉద్యోగుల తరహాలో ఇకపై నెల నెలా చెల్లించాలని ముఖ్య మంత్రి ఎ.రేవంత్ రెడ్డి ఆదేశించారు. రాష్ట్రంలోని గ్రామ పంచాయతీల్లో 92351 మంది ఉద్యోగులు పని చేస్తున్నారు. వీరికి ప్రతి నెలా రూ. 116 కోట్లు జీతాలు చెల్లించాల్సి ఉంది.

వీరందరికీ జీతాల చెల్లింపులో ఆలస్యం కాకుండా స్పష్టమైన విధానం అనుసరించాలని పంచాయతీ రాజ్, ఆర్థిక శాఖ అధికారులను ముఖ్య మంత్రిఆదేశించారు. గ్రీన్ చానెల్‌లో వీరికి జీతాలు చెల్లించాలని చెప్పారు. గురువారం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌లో పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు మాజీ మంత్రి జానారెడ్డి,

మిగతా 2లో..

## సుప్రీంలో కెటిఆర్‌కు చుక్కెదురు

- క్వాష్ పిటిషన్ అత్యవసర విచారణకు నో
- 15న విచారిస్తామన్న చీఫ్ జస్టిస్ ఖన్నా



న్యూఢిల్లీ,జనవరి9, (వార్త వేదిక సూర్య): బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌కు సుప్రీం కోర్టులో ఊరట లభించలేదు. ఆయన వేసిన క్వాష్ పిటిషన్‌ను శుక్రవారం విచారణకు తీసుకునేందుకు చీఫ్ జస్టిస్ నిరాకరించారు. ఈనెల 15న సుప్రీంలో కేటీఆర్ క్వాష్ పిటిషన్‌పై విచారణ జరుగనుంది. 15వ తేదీన విచారణకు లిస్ట్ చేసినందున అదే రోజు విచారిస్తామని సీజే స్పష్టం చేశారు. అప్పటి దాకా కేటీఆర్ క్వాష్ పిటిషన్‌ను విచారించాల్సిన అవసరం లేదని అభిప్రాయపడ్డారు. ఫార్ములా ఈ కార్ రేస్ కేసుకు సంబంధించి తెలంగాణ హైకోర్టు... కేటీఆర్ వేసిన క్వాష్ పిటిషన్‌ను

మిగతా 2లో..

## పాలమూరు జిల్లాను అన్నపూర్ణగా తీర్చిదిద్దుతాం

- మూడు సంవత్సరాల్లో పాలమూరు రంగారెడ్డి పూర్తి చేస్తాం
- వనపర్తి జిల్లా కేంద్రంలో కాంగ్రెస్ కార్యకర్తల సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు




వనపర్తి, జనవరి9, (వార్త వేదిక సూర్య): రాబోయే మూడు సంవత్సరాల్లో పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకాన్ని పూర్తి చేస్తాం, వలసల జిల్లాలో సాగునీరుపారించి అన్నపూర్ణగా తీర్చిదిద్దుతామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. గురువారం ఆయన వనపర్తి,

మిగతా 2లో..

## 95 శాతం ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తుల పరిశీలన పూర్తి

- ఫిర్యాదుల కోసం ప్రత్యేక వెబ్‌సైట్
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్,(వార్త వేదిక సూర్య): ఇందిరమ్మ లబ్ధిదారులకు మరింత పారదర్శకమైన సేవలను అందించాలనే లక్ష్యంతో ఫిర్యాదుల కోసం ఇందిరమ్మ ఇండ్లు గ్రీవెన్స్ మాడ్యూల్‌ను తీసుకురావడం జరిగిందని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. గురువారం నాడు సచివాలయంలోని తన కార్యాలయంలో ఈ గ్రీవెన్స్ మాడ్యూల్‌ను మంత్రి ప్రారంభించారు. ఈ సందర్భంగా

మిగతా 2లో..

# తొక్కిసలాట ఘటనపై న్యాయ విచారణ

- భక్తుల మృతి కలిచి వేసింది
- మృతుల కుటుంబాలకు రూ. 25 లక్షలు... తీవ్రంగా గాయపడ్డ వారికి రూ. 5 లక్షల చొప్పున పరిహారం
- తోపులాటలో గాయపడ్డవారికి రేపు ప్రత్యేక దర్శనం
- నిర్లక్ష్యంగా వ్యవహరించిన డీఎస్పీ రమణకుమార్, గోశాల డైరెక్టర్ హరినాథ్‌రెడ్డి సస్పెన్షన్
- ఎస్పీ సుబ్బారాయుడు, జేఈవో గౌతమి, టీటీడీ సీఎస్ఓ శ్రీధర్ బదిలీ
- తిరుమలలో ఎలాంటి దుర్ఘటన జరగకూడదని ఓ భక్తుడిగా కోరుకుంటా...
- తిరుమలలో రాజకీయాలకు చోటులేదు
- మీడియా సమావేశంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు
- ప్రమాద స్థలాన్ని పరిశీలించిన ముఖ్యమంత్రి
- స్విమ్స్, పద్మావతి ఆసుపత్రుల్లో క్షతగాత్రులకు పరామర్శ



తిరుపతి,జనవరి9, (వార్త వేదిక సూర్య): 'పవిత్ర దివ్యక్షేత్రం తిరుపతిలో జరిగిన బాధాకరమైన ఘటన నన్ను తీవ్రంగా కలిచివేసింది. భక్తుల మరణ వార్త విని ఎంతో బాధపడ్డా. ఇటువంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకునేలా టీటీడీ అధికారులను ఆదేశిస్తున్నా. తిరుమల పవిత్రతను కాపాడా ల్సిన బాధ్యత ఒక వెంకటేశ్వరస్వామి భక్తుడిగా, రాష్ట్ర ముఖ్య మంత్రిగా నాపై ఉంది. తొక్కిసలాట ఘటనపై న్యాయ విచా రణకు ఆదేశిస్తున్నా.' అని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. తిరుపతిలో వైకుంఠ ఏకాదశి టోకెన్ల జారీ సందర్భంగా బుధవారం జరిగిన తోపులాటలో ఆరుగురు భక్తులు మృతి చెందడంపై ముఖ్యమంత్రి విచారం వ్యక్తం చేశారు. తొక్కిసలాట జరిగిన ప్రాంతాన్ని నిశితంగా పరిశీలించి, దుర్ఘటనపై అక్కడే అధికారులను ప్రశ్నించారు. అనంతరం స్విమ్స్, పద్మావతి ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్న క్షతగాత్రులను ముఖ్యమంత్రి పరామర్శించారు. ఆసుపత్రుల్లోనే రెండుగంటల పాటు ఉండి గాయపడ్డ అందరినీ సీఎం పరామర్శించారు.మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అనంతరం టీటీడీ పరి పాలనా భవనంలో ఘటనపై టీటీడీ ఛైర్మన్ బీఆర్ నాయుడు, ఈఓ శ్యామలారావు, మంత్రులు, అధికారులతో సమీక్షించారు.

**మృతి చెందిన వారికి రూ. 25 లక్షలు... తీవ్రంగా గాయపడ్డ వారికి రూ. 5 లక్షల పరిహారం**

'తిరుమల కొండపై ఇంతటి విషాదం జరగడం నన్ను ఎంతో బాధిస్తోంది. తొక్కిసలాటలో ఆరుగురు భక్తులు ప్రాణాలు విడిచారు. లావణ్య(విశాఖ), శాంతి(విశాఖ),నాయుడు బాబు (నర్సీపట్నం), రజనీ(విశాఖ), నిర్మల (కోయంబత్తూర్), మల్లిక (మెట్టు సేలం) భక్తులు మరణించారు... వారి ఆత్మకు శాంతికలగాలని భగవంతుణ్ని ప్రార్థిస్తున్నాను. మృతుల కుటుంబాలకు రూ. 25లక్షల చొప్పున పరిహారం అందిస్తాం. మృతుల కుటుంబసభ్యుల్లో ఒకరికి కాంట్రాక్ట్ ఉద్యోగం ఇస్తాము. తొక్కిసలాటలో తీవ్రంగా గాయపడ్డ వారికి రూ. 5 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తాము. చికిత్స పొందేవారికి ప్రభుత్వమే వైద్య ఖర్చులు భరిస్తుంది. ఈ ఘటనలో మరో 33 మంది గాయపడ్డారు. వారికి రూ. 2 లక్షల చొప్పున ఆర్థిక సాయం అందిస్తాము. వీరందరికీ వైకుంఠ ఏకాదశి నాడు వెంకటేశ్వరస్వామి దర్శన భాగ్యం కల్పిస్తాం. దర్శనం అనంతరం

మిగతా 2లో..

## తిరుపతిలో తప్పు జరిగింది.. క్షమించండి



- టీటీడీ ఈ.వో. శ్యామలరావు, అడిషినల్ ఈవో వెంకయ్య చౌదరి బాధ్యతల నిర్వహణలో విఫలం
- అధికారులు చేసిన తప్పిదానికి ప్రభుత్వం నిందలు మోస్తోంది
- మృతుల ఇళ్లకు టీటీడీ సభ్యులు వెళ్ళి క్షమాపణలు కోరాలి
- టీటీడీ వ్యవహారాల్లో ప్రక్షాళన మొదలవ్వాలి...
- వి.ఐ.పి.లపై కాదు సామాన్యుల దర్శనాలపై దృష్టిపెట్టాలి
- తిరుపతి తొక్కిసలాటఘటన ప్రదేశం పరిశీలన
- క్షతగాత్రులకు పరామర్శ అనంతరం మీడియాతో మాట్లాడిన రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్

తిరుపతి,జనవరి9, (వార్త వేదిక సూర్య): వైకుంఠ ద్వార దర్శనం టోకెన్ల జారీ సందర్భంగా తిరుపతిలో చోటుచేసుకున్న తొక్కిసలాట ఘటనకు ప్రభుత్వం తరఫున క్షమాపణలు చెబుతున్నట్లు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. తప్పు జరిగింది. బాధ్యత తీసుకుంటాము అన్నారు. మృతుల కుటుంబీకులు, క్షతగాత్రులు, రాష్ట్ర ప్రజలు, వేంకటేశ్వర స్వామి భక్తులు, హైందవ ధర్మాన్ని ప్రతి ఒక్కరినీ క్షమించమని ప్రభుత్వం కోరుతోంది అన్నారు. గురువారం సాయంత్రం పవన్ కల్యాణ్ తిరు పతి చేరుకున్నారు. విమానాశ్రయం నుంచి నేరుగా తొక్కిసలాట చోటు చేసుకున్న బైరాగిపట్టెడ ప్రాంతం లోని పద్మావతి పార్క్, రామానాయుడు

మిగతా 2లో..

మరిన్ని తాజా వార్తల కోసం స్కాన్ చేయండి

## ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించిన ప్రధాని మోదీ



భువనేశ్వర్,జనవరి9, (వార్త వేదిక సూర్య): విదేశీ భారతీయుల కోసం కేంద్ర ప్రభుత్వం ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్ రైలును ప్రారంభించింది. భువనేశ్వర్‌లో జరుగుతున్న 18వ ప్రవాసీ భారతీయ దివస్ సందర్భంగా ఈ రైలును వర్చువల్‌గా ప్రధాని మోదీ ప్రారంభించారు. ఎన్ఆర్ఐ టూరిస్టుల కోసం ఈ రైలును స్టార్ట్ చేశారు. ఢిల్లీలోని నిజాముద్దీన్ రైల్వే స్టేషన్ నుంచి ఈ రైలు బయలుదేరింది. మూడు వారాల జర్నీ ఉంటుంది. దేశంలోని పలు సంప్రదాయ,మతపరమైన ప్రదేశాలను ఆ రైలు చుట్టి వస్తుంది. ప్రవాసీ భారతీయ ఎక్స్‌ప్రెస్‌ను.. ప్రత్యేక టూరిస్టు రైలును

మిగతా 2లో..



## భూభారతికి గవర్నర్ ఆమోదం

- వీలైనంత త్వరగా చట్టాన్ని అమలులోకి తెస్తాం
- ప్రజలకు మెరుగైన రెవెన్యూ సేవలు అందిస్తాం
- రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి

హైదరాబాద్, జనవరి9, (వార్త వేదిక సూర్య): చారిత్రాత్మకమైన భూ భారతి చట్టాన్ని గవర్నర్ శ్రీ జిష్ణుదేవ్ వర్మ ఆమోదించిన నేపథ్యంలో వీలైనంత త్వరలో ఈ చట్టాన్ని అమలులోకి తీసుకువచ్చేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అధికారులను ఆదేశించారు. తెలంగాణ ప్రజానీకానికి మెరుగైన, సమగ్రమైన రెవెన్యూ సేవలను సత్వరమే అందించాలన్న ఆశయంతో భూభారతి చట్టాన్ని తీసుకురావడం జరిగింది. రాష్ట్రంలో భూ

మిగతా 2లో..

## రూ.8 వేల కోట్లు చెల్లించేందుకు మనసు రావడం లేదా?

- ఆరోగ్యశ్రీ, ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలను చెల్లించకపోవడాన్ని తప్పుపట్టిన బండి సంజయ్
- ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిలను చెల్లించాలి
- సీఎం రేవంత్ రెడ్డికి కేంద్ర మంత్రి బండి సంజయ్ బహిరంగ లేఖ



హైదరాబాద్,జనవరి9, (వార్త వేదిక సూర్య): ఏళ్ల తరబడి పేరుకుపోయిన ఫీజు రీయింబర్సుమెంట్ బకాయిలను తక్షణమే విడుదల చేయాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డికి బహిరంగలేఖ రాశారు. విద్య, వైద్యం విషయంలో కాంగ్రెస్ తీరు కోట్లాది మంది ప్రజలను తీవ్రమైన ఆందోళనకు గురిచేస్తోంది. 'ఆరోగ్యశ్రీ', ఫీజు రీయంబర్స్ మెంట్ పథకం అమలులో కాంగ్రెస్ ప్రభుత్వ తీరు 'నోటితో పొగిడి నొసటితో వెక్కిరించినట్లుంది.

ఒకవైపు 'ఆరోగ్యశ్రీ' పరిమితిని రూ.10 లక్షలకు పెంచుతున్నట్లు, ఆరోగ్య సేవలను విస్తరిస్తున్నట్లు ప్రకటించారు.

మిగతా 2లో..

# ప్రజల ఆకాంక్షలు తుంగలో తొక్కిన రేవంత్ సర్కార్



**ఎల్ బి నగర్, జనవరి9, (వార్త వేదిక సూర్య):** ప్రజల ఆకాంక్షలు తుంగలో తొక్కి రేవంత్ సర్కార్ పరిపాలన సాగిస్తుందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి అన్నారు. గురువారం ఎల్బీనగర్ లోని జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో ప్రధాన ప్రతిపక్షంగా ఉన్న బిజెపి కార్యాల యాలపై దాడులు చేయడం సహేతుకం కాదన్నారు. ఇష్టాను సారంగా ప్రవర్తిస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు. ఇచ్చిన హామీలు మరచి డైవర్ట్ రాజకీయాలు చేస్తున్న రేవంత్ సర్కార్ ఇందిరమ్మ రాజ్యం అంటే ఇదేనా అని ప్రశ్నించారు. సంస్థాగతంగా ప్రజాస్వామ్య పద్ధతిలో పార్టీలో ఎన్నికలు నిర్వహించామని పార్టీ ప్రతి ఒక్కరిని గుర్తించి ఉపయోగించుకుంటుందన్నారు. అందరి ఏకాభిప్రాయంతో సీనియర్ల అభిప్రాయం మేరకు అందరి సమక్షంలో అన్ని సామాజిక సమీకరణాలను దృష్టిలో ఉంచుకుని డివిజన్ అధ్యక్షులను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి, మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చందర్ జి, ఎల్బీనగర్ అసెంబ్లీ కన్వీనర్ కొత్త రవీందర్ గౌడ్, కళ్లెం రవీందర్ రెడ్డి, మహిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తొర్రురు మండలం రెడ్డి సంక్షేమ పరివార్ సమితి క్యాలెండర్ ఆవిష్కరణ



**తొర్రూర్, జనవరి9, (వార్త వేదిక సూర్య):** తొర్రురు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తొర్రురు మండల రెడ్డి సంక్షేమ పరివార్ సమితి నూతన క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పాలకుర్తి శాసనసభ్యురాలు యశస్విని ఝాన్సీ రెడ్డి క్యాలెండర్‌ను ఆవిష్కరించి, సమితి సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని ఝాన్సీ రెడ్డి మాట్లాడుతూ..సమితి గ్రామీణ ప్రజల అభ్యున్నతికి, సామాజిక సేవలందించడంలో చేస్తున్న కృషిని ఎమ్మెల్యే గారు అభినందించారు. రెడ్డి సమాజం సమిష్టి శక్తితో సమాజ అభివృద్ధిలో ముఖ్య పాత్ర పోషించేందుకు ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని సూచించారు.

సమాజంలో అణగారిన వర్గాల అభివృద్ధి కోసం సంక్షేమ సమితులు అవసరమని అన్నారు. సమాజ సౌభ్రాతృత్వాన్ని కాపాడుతూ, ప్రతి వ్యక్తికి అభివృద్ధి అవకాశాలు కల్పించడానికి కృషి చేయాలి" అని సూచించారు..

యువత ఈ సమితి కార్యక్రమాల్లో భాగస్వాములై, వారి ప్రతిభను అభివృద్ధి చేసుకోవాలని ఎమ్మెల్యే గారు పిలుపునిచ్చారు. సమాజ సేవతో పాటు విద్య, ఉపాధి, మరియు క్రీడలలో పాల్గొనడంపై దృష్టి పెట్టాలని యువతకు సూచనలు ఇచ్చారు. రెడ్డి సంక్షేమ సమాజం రూపొందిస్తున్న భవిష్యత్ ప్రణాళికలకు తమ పూర్తి సహకారం ఉంటుందని తెలిపారు. సామాజిక సేవా కార్యక్రమాలు మరింత విస్తరించేందుకు ప్రభుత్వ సహకారాన్ని తీసుకురావడానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు..

ఈ కార్యక్రమంలో సమితి అధ్యక్షులు, సమితి సభ్యులు, స్థానిక నాయకులు, మరియు గ్రామ సమితి పెద్దలు, తదితరులు, పాల్గొన్నారు.



## బౌద్ధనగర్ డివిజన్‌లో మేయర్ గద్వాల విజయలక్ష్మి పర్యటన

**సికింద్రాబాద్,జనవరి9, (వార్త వేదిక సూర్య):**
బౌద్ధనగర్ డివిజన్ వార్డ్ 146 పలు ప్రాంతాల్లో గురువారం తెలంగాణ జిహెచ్ఎంసి మేయర్ గద్వాల విజయలక్ష్మి స్థానిక కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ కంది శైలజ శ్రీకాంత్ తో కలిసి పర్యటించారు. అక్కడ



ఉన్న సమస్యలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, ఎంపి అనిల్ కుమార్ యాదవ్, ఆడం సంతోష్, మాజీ కార్పొరేటర్ కంది నారాయణ, బిఆర్ఎస్ నాయకులు బెజ్జంకి రాజేష్ సీనియర్ నాయకులు, మహిళలు, యువకులు పాల్గొన్నారు.

## గ్రామపంచాయతీ నిధుల దుర్వినియోగంలో తొర్రూరు ఎంపీడీవో సస్పెండ్

**తొర్రూర్ డివిజన్, జనవరి9, (వార్త వేదిక సూర్య):**
మహబూబాబాద్ జిల్లా, తొర్రూర్ డివిజన్ కేంద్రంకు చెందిన, మండల పరిషత్ డెవలప్మెంట్ ఆఫీసర్,,(ఎంపీడీవో,),, ను, సస్పెండ్ చేస్తూ, ఉత్తర్వులు జారీచేసిన, మహబూబాబాద్ కలెక్టర్, అద్వైత్ కుమార్ సింగ్, వివరాల్లోకి వెళితే, పాలకుర్తి నియోజకవర్గం, పెద్ద వంగర మండలం, బొమ్మకల్లు గ్రామానికి చెందిన, గ్రామ పంచాయతీ నిధులను, అక్రమంగా, విత్ డ్రా చేసినందుకు, బాధిత ఎంపీడీవోను, బాధ్యతలనుంచి, తొలగిస్తూ, వారి స్థానంలో, పెద్దవంగర మండలం, ఎంపీడీవో, వేణుమాధవ్, కు, ఆదనపు బాధ్యతలు, తెలుపుతూ, ఉత్తర్వులు జారీ చేశారు, ఇంకా మిగతా వివరాలు తెలియాల్సి ఉంది.

## ప్రజలందరికీ ఏకాదశి శుభాకాంక్షలు



**సికింద్రాబాద్ వార్త వేదిక సూర్య జనవరి 09:** తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మరియు బౌద్ధనగర్ డివిజన్ ప్రజలందరికీ స్థానిక కార్పొరేటర్ జిహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్ వైకుంఠ ఏకాదశి శుభాకాంక్షలు తెలియజేశారు. ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రజలందరికీ ఆ యొక్క వేంకటేశ్వర స్వామి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు.

## రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి డివిజన్ అధ్యక్షుల నియామకం

**ఎల్ బి నగర్, జనవరి9, (వార్త వేదిక సూర్య):**
రంగారెడ్డి అర్బన్ జిల్లా బిజెపి డివిజన్ అధ్యక్షులను ఎన్నికల అధికారి మాజీ డిప్యూటీ మేయర్ సుభాష్ చంద్రర్ జి పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుజ్జుల ప్రేమేందర్ రెడ్డి, జిల్లా అధ్యక్షుడు సామ రంగారెడ్డి సమక్షంలో గురువారం పార్టీ జిల్లా కార్యాలయంలో ప్రకటించారు.

నాగోల్ డివిజన్ అధ్యక్షుడుగా ఫంగ శ్రీకాంత్, మనసురాబాద్ అధ్యక్షుడిగా ఎం హరీష్ రెడ్డి, హయత్ నగర్ అధ్యక్షుడిగా గంగాని శ్రీనివాస్, హస్తినాపురం అధ్యక్షుడిగా ఎరుకల మల్లేష్ గౌడ్, చంపాపేట్ అధ్యక్షుడిగా పోరెడ్డి రవీందర్ రెడ్డి, కొత్తపేట అధ్యక్షుడిగా మంచి రాజేష్ కుమార్, చైతన్యపురి అధ్యక్షుడిగా నవీన్ యాదవ్, గడ్డి అన్నారం అధ్యక్షుడిగా దాసరి జయప్రకాష్, మియాపూర్ అధ్యక్షుడిగా ఆకుల లక్ష్మణ్, హఫీజ్ పేట అధ్యక్షుడిగా జితేందర్, గచ్చిబౌలి అధ్యక్షుడిగా శివకుమార్ కింగ్, వివి నగర్ డివిజన్ అధ్యక్షుడిగా డాక్టర్ వంశీ రెడ్డి, ఆల్విన్ కాలనీ అధ్యక్షుడిగా రమేష్, పాపి రెడ్డి నగర్ అధ్యక్షుడిగా బాలు యాదవ్, శేరిలింగంపల్లి అధ్యక్షుడిగా కిషోర్ యాదవ్, చందానగర్ అధ్యక్షుడిగా శ్రీనివాస్ రెడ్డి లను నియమించారు. జిల్లా కౌన్సిల్ సభ్యులుగా ఆయా డివిజన్ల నుండి 13 మంది సభ్యులను ఎన్నుకోవడం జరిగిందని అన్నారు.

## స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

**ఖమ్మం(మధిర), జనవరి9, (వార్త వేదిక సూర్య):**
మండల పరిధిలోని రేమిడిచర్ల ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు స్వేచ్ఛ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆ సంస్థ కార్యదర్శి డాక్టర్ చల్లా కోటయ్య ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులు మొక్కలు నాటి పర్యావరణాన్ని పరిరక్షించాలని అదేవిధంగా ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని, ప్రతి ఒక్క వ్యక్తి ఒక మొక్కను నాటాలని సూచించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు కొలిక





పోగు శ్రీనివాసరావు ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ అంద జేయడం అభినందనీయం అని అన్నారు. ఈ సంద ర్భంగా ఆ సంస్థ డైరెక్టర్ నాళ్ళ భానుచందర్ మాట్లా డుతూ పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు సంబం ధించి అనేక సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో నక్క వెంకటేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది ఎరమల వెంకటరామి రెడ్డి, ఇనపనూరి పుల్లమ్మ, పుప్పాల రాంబాబు, చిన్న, చిట్టి, ఫణికుమార్, మోదుగు సతీష్ షేక్ వజీర్ తదితరులు పాల్గొన్నారు.



## హెచ్ఐవి ఎయిడ్స్‌పై డ్రైవర్లకు అవగాహన సదస్సు

**వలిగొండ,జనవరి9, (వార్త వేదిక సూర్య):** వలిగొండ మండల కేంద్రంలోని స్కిడ్ స్వచ్ఛంద సంస్థ యాదాద్రి భువనగిరి జిల్లా వారు తెలంగాణ రాష్ట్ర ఎయిడ్స్ నియంత్రణ సంస్థ వారి ఆదేశాల మేరకు గురువారం హెచ్ఐవి ఎయిడ్స్ పైన వలిగొండలోని SMLNS కార్ యూనియన్ డ్రైవర్లకు హెచ్ఐవి స్కానింగ్ పరీక్షలు చేయడంతో పాటుగా హెచ్ఐవి ఎయిడ్స్ పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కిడ్ స్వచ్ఛంద సంస్థ సిబ్బంది. ఓ ఆర్ డబ్ల్యు చామంతి, గొర్ర సంతోష మరియు యూనియన్ అధ్యక్షులు కొక్కల సత్తయ్య, గుండు వెంకటేష్, గంగారం రమేష్,కూర వెంకటేష్,మైలారం నర్సింహ, ముబిన్, తోట రాములు, కనకబోయిన రఘుపతి, మైసోళ్ల వెంకటేశం,జెట్ట సత్యం, పబ్బు నాని,కొమ్మగాని సురేష్ పాల్గొన్నారు.




## సీతాఫాల్మండి డివిజన్‌లో కార్పొరేటర్ పర్యటన



**సికింద్రాబాద్,జనవరి9, (వార్త వేదిక సూర్య):**
గత కొన్ని రోజులుగా సీతాఫల్మండి డివిజన్ నామాలగుండులో త్రాగునీరు కాలుష్యం అవుతుందని ఈ విషయం తెలుసుకున్న స్థానికులు కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల గురువారం వివిధ అధికారులతో పైప్ లైన్ పనులను పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ ప్రజలకి ఏవిధంగా ఇబ్బంది లేకుండా పనులను వేగవంతం చేయాలని అధికారులకు సూచించారు ఆమె వెంట స్థానిక నేతలు ఉన్నారు.

## కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల

**సికింద్రాబాద్, జనవరి9, (వార్త వేదిక సూర్య):**
వైకుంఠ ఏకాదశి సందర్భంగా నామాలగుండులోని కళ్యాణ వేంకటేశ్వర స్వామి ఆలయ ఏర్పాట్లను పరిశీలించిన కార్పొరేటర్ శ్రీకళ్యాణ వేంకటేశ్వరస్వామి



ఆలయంలో జరగుతున్న ఏర్పాట్లను డీసీపీ బృందంతో కలిసి కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ గారు పరిశీలించారు. ఆమె మాట్లాడుతూ వైకుంఠ ఏకాదశి సందర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులూ లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులకు ఆదేశించారు. డీసీపీ బాలస్వామి, ఎసిపి జైపాల్ రెడ్డి, చిలకలగూడ ఇన్స్పెక్టర్ అనుదీప్ తదితరులున్నారు.

## ముగ్గుల పోటీలు విజేతలకు బహుమతులు అందచేసిన కార్పొరేటర్ కొంతం దీపిక

**సికింద్రాబాద్,జనవరి9, (వార్త వేదిక సూర్య):**
సంక్రాంతి సంబరాలు పురస్కరించుకొని ఆటల్ బిహారీ వాజపేయి శాంతిజయంతి ఉత్సవాల్లో భాగంగా ఎబివి ఫౌండేషన్ అద్వర్యంలో స్కిల్ డెవలప్మెంట్ సెంటర్ వద్ద




శిక్షణ పొందుతున్న మహిళలకు ముగ్గుల పోటీల కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా స్థానిక మోండా మార్కెట్ డివిజన్ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పాల్గొన్నారు. అనంతరం మహిళలకు బహుమతులు అందజేశారు. ఆమె వెంట స్థానిక నేతలు ఉన్నారు.




## శబరిమలకు బయలుదేరిన కంటోన్మెంట్ ఎమ్మెల్యే శ్రీ గణేష్

**సికింద్రాబాద్,జనవరి9, (వార్త వేదిక సూర్య):**
గత 41 రోజులుగా అయ్యప్ప స్వామి దీక్షలో ఉన్న కంటోన్మెంట్ శాసనసభ్యులు శ్రీగణేష్ గురువారం బొల్లారం అయ్యప్ప దేవాలయంలో ఇరుముడి కట్టుకొని శబరిమలకు బయలు దేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఆ యొక్క అయ్యప్ప స్వామి ఆశీస్సులు ఎల్లప్పుడూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ ఉండాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.








**10 రోజులపాటు జరిగే వేడుకలకు రోజుకు లక్ష 50 వేల మంది భక్తులు వస్తారని అంచనా**

**10 వేల ఉచిత భోజన సదుపాయాలు ఏర్పాట్లు**

**వైకుంఠ ఏకాదశి ఏర్పాట్లపై మీడియా సమావేశంలో ప్రధాన అర్చకులు శ్రవణ్ అయ్యగారు, డైరెక్టర్లు మానేపల్లి మురళీకృష్ణ, మానేపల్లి గోపికృష్ణ వెల్లడి**

# నేటి నుండి స్వర్ణగిరి దేవస్థానంలో వైకుంఠ ఏకాదశి వేడుకలు

**యాదాద్రి భువనగిరి బ్యూరో,జనవరి9, (వార్త వేదిక సూర్య):** వైకుంఠ ఏకాదశి సందర్భంగా కలియుగ దైవంగా వెలిసి రెండవ తిరుపతిగా ప్రసిద్ధి గాంచుతున్న స్వర్ణ గిరి దేవస్థానంలో నీటి నుండి పది రోజులపాటు ఏకాదశి వేడుకలను కనుల పండుగగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గురువారం దేవస్థానంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఆలయ ప్రధాన అర్చకులు శ్రవణ్ అయ్యగారు. డైరెక్టర్లు మానేపల్లి మురళీకృష్ణ, గోపికృష్ణ లు మాట్లాడుతూ పది రోజులపాటు జరిగే వైకుంఠ ఏకాదశి వేడుకలకు స్వర్ణ గిరి ఆలయాన్ని దీదీప్య మానంగా సర్వాంగ సుందరంగా తీర్చిదిద్ది. ఆలయ ప్రాంగణం పరిసర ప్రాంతాలను సర్వం సిద్ధం చేసినట్లు వివరించారు. నేటి నుండి 19వ తేదీ వరకు జరిగే ఈ ఉత్సవాలకు విచ్చేసి భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా జాగ్రత్తగా అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు వారు పేర్కొన్నారు. రోజుకు 1,50, వేల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని వేడుకలు పూర్తయ్యే వరకు 10 లక్షల మంది భక్తులు స్వామివారిని దర్శించుకునే అవకాశం ఉందని అంచనా వేస్తున్నట్లు వివరించారు. దర్శనానికి వచ్చే భక్తులకు పార్కింగ్ సౌకర్యం కల్పిస్తూ, క్యూ లైన్ లో అడుగడుగునా మంచినీటి సరఫరా, మజ్జిగ, బిస్కెట్స్ అందిస్తామన్నారు. అదేవిధంగా వైద్య బృందం, అంబులెన్సులు, ఫైర్ సిబ్బంది, పోలీస్ సిబ్బంది అందుబాటులో ఉంచి ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల చర్యలను ఆలయ కమిటీ తీసుకుంటుందని తెలిపారు. 500 నుంచి 1000 మంది వాలంటీర్లను అందుబాటులో ఉంటారన్నారు. ఆన్లైన్లో దర్శనం టికెట్స్ అందుబాటులో ఉన్నాయి టైం స్లాట్ ప్రకారం దర్శనం కల్పిస్తాం వెబ్సైట్లో అన్ని వివరాలు. భక్తులకు సమాచారం ఇవ్వడానికి నాలుగు కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. పది రోజులపాటు ఉత్తర ద్వార దర్శనం ఉంటుంది పల్లకి సేవ ద్వారా స్వామివారిని ఉత్తర ద్వారం గుండా తీసుకొస్తామన్నారు వైకుంఠ వాతావరణంను భక్తులకు కల్పిస్తామని స్వామి వారి సేవలో భక్తులు సంపూర్ణమైన విశ్వాసం భక్తి భావనతో సంతోషంగా పాల్గొనాలని కోరారు. ప్రతి ఒక్క భక్తుడు స్వర్ణగిరికి విచ్చేసి స్వామివారిని ఉత్తర ద్వారా దర్శనం ద్వారా దర్శనం చేసుకుని పరిపూర్ణ అనుగ్రహానికి పాత్రులు కావాలని వారు కోరారు.

# ఏకగ్రీవంగా రెండవసారి బిజెపి మండల అధ్యక్షునిగా సుర్వి రాజు గౌడ్



**సంస్థాన్ నారాయణపురం,(వార్త వేదిక సూర్య):** భారతీయ జనతా పార్టీ సంస్థాగత ఎన్నికలలో భాగంగా క్రియాశీల సభ్యులు మరియు బూత్ అధ్యక్షులందరి అభిప్రాయాలు స్వీకరించి సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షునిగా అల్లందేవిచెర్వు గ్రామానికి చెందిన సుర్వి రాజుగౌడ్ని, జిల్లా కౌన్సిల్ సభ్యునిగా చిమిర్యాల గ్రామానికి చెందిన దాసోజు వెంకటాచారి లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది ఈ నియామకాలు తక్షణమే అమల్లోకి వస్తాయనీ రాష్ట్ర అధికార ప్రతినిధి నల్గొండ జిల్లా ఎన్నికల ఇన్చార్జ్ కట్టా సుధాకర్ రెడ్డి గారు తెలియజేశారు.

ఈ సందర్భంగా సుర్వి రాజుగౌడ్ గారు మాట్లాడుతూ తన ఎన్నికకు సంహరించిన BJP రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ గంగిడి మనోహర్ రెడ్డి గారికి,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దోనూరు వీరారెడ్డి గారికి,నల్గొండ జిల్లా అధ్యక్షులు నాగం వర్షిత్ రెడ్డి గారికి,మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షంగౌడ్ గారికి,జిల్లా ఉపాధ్యక్షులు బచ్చనబోయిన దేవేందర్ యాదవ్ గారికి, OBC మోర్చా రాష్ట్ర కార్యదర్శి జక్కలి రాజు యాదవ్ గారికి,జిల్లా నాయకులు భాస్కర నర్సింహ గారికి,వంగరి రఘు గారికి,జక్కర్తి బిక్షం గారికి,సంగిశెట్టి లక్ష్మీనారాయణ గారికి, నందగిరి జగత్ కుమార్ గౌడ్ గారికి, వివిధ మోర్చాల నాయకులకు,పార్టీ సీనియర్ నాయకులకు, మండల అధ్యక్షుని ఎన్నికలలో భాగంగా జరిగినటువంటి అభిప్రాయ సేకరణలో తనకు మద్దతుగా నిలిచి అఖండ మెజారిటీనిచ్చిన పార్టీ క్రియాశీల సభ్యులకు,బూత్ అధ్యక్షులకు మరియు కార్యకర్తలందరికి పేరు పేరునా ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ సంస్థాన్ నారాయణపురం మండలం లోని 31 గ్రామాలలోని కార్యకర్తలందరిని కలుపుకొని వారి సహకారంతో పార్టీని మరింత బలోపేతం చేస్తానని,రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పని చేస్తానని అన్నారు.

# ఈనెల 19న జరిగే జాతీయ అవార్డు పురస్కారాలను జయప్రదం చేయండి

**- జాతీయ అవార్డు గ్రహీత ఆర్ బి రాములు**



**సంస్థాన్ నారాయణపురం,(వార్త వేదిక సూర్య):** గ్రామీణ ప్రాంత కళాకారులను ప్రోత్సహిస్తూ తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ కర్ణాటక తమిళనాడు పలు రాష్ట్రాలలో కళాకారులను చైతన్యపరుస్తూ మట్టిలో మాణిక్యాన్ని వెలుగులోకి తీసుకొచ్చే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న తెలుగు సంస్కృతి సాహితీ సేవా ట్రస్ట్ ఆంధ్ర ప్రదేశ్ బుక్ ఆఫ్ రికార్డ్స్వార్షికోత్సవంలో సందర్భంగా విజయవాడలో జరుగుతున్నట్లు సీనియర్ జర్నలిస్టు జాతీయ ఉత్తమ అవార్డు గ్రహీత ఆర్ బి రాములు తెలిపారు.

కళా రంగం కళాకల కోసం కాదు ప్రజల కోసం వారికి కష్టనష్టాలు తెలియపరిచేది కళాకారుడు ఆనందానికి రూతలూగించేటువంటి వ్యక్తి కళాకారుడు కళాకారుడు తన వ్యక్తిగత ప్రయోజనాల కోసం కానీ ప్రజల కోసం అనునిత్యం ప్రజల మధ్యలో ఉంటూ తమ ఆటపాటలతో తమ కళా ప్రదర్శనలతో అన్ని రంగాల ప్రజలను చేరదీసేటు వంటి వ్యక్తి కళాకారుడు ప్రశ్నించాలన్న పాటతోని తన కళాబృందాలతోటి ఎంతోమంది గాయకులు ఎంతోమంది కళాకారులు వారిచ్చేటువంటి ప్రదర్శనకు లక్షలాది మందిని ఆకట్టుకుంటారు సింధు యక్షగానం కూచిపూడి డప్పుల దరువులు కిన్నెర ఇలాంటి కార్యక్రమాలు ప్రజలకు తెలియపరిచే విధంగా చేసినటువంటి మహా వ్యక్తులకు సహకరించాలని కళాకారుల తరఫున వేడుకుంటున్నామని అన్నారు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కళాకారులకు వాళ్ళ కలను గుర్తించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. నేటి సమాజంలో అంతరించిపోతున్న కళలను గుర్తించుకొని కాపాడుకోవాల్సిన బాధ్యత మనపై ఉన్నది కళాకారులను చిన్నచూపు చూసే ప్రతి ఒక్కరికి సరైన పందాలు అర్థమయ్యే విధంగా చెప్పాలి అప్పుడు కళాకారుని ప్రాముఖ్యత పెరుగుతుంది

సమ సమాజ నిర్మాణం కోసం అడుగులు వేస్తున్న తెలుగు సంస్కృతి సాహితి బుక్ ఆఫ్ రికార్డ్ ఆంధ్ర ప్రదేశ్ గౌరీ శంకర్ ఆధ్వర్యంలో నిర్వహించేఈ కార్యక్రమాన్ని ఆంధ్రప్రదేశ్ తెలంగాణ ప్రజాప్రతినిధులు స్వచ్ఛంద సేవ సంస్థ అధినేతలు పాల్గొంటున్న సందర్భంగా ప్రతి ఒక్కరు సహకరించి విజయవంతం చేయాలని కోరుతున్నాం.

# ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

**వైద్యులు సిబ్బంది సమయపాలన పాటించాలి లేదా చర్యలు తప్పవు : కలెక్టర్ ఎం.హనుమంతరావు**





**యాదాద్రి భువనగిరి బ్యూరో, జనవరి9, (వార్త వేదిక సూర్య):** ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు అన్నారు. గురువారం బొమ్మల రామారంలో గల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది యొక్క అటెండెన్స్ రిజిస్టర్ పరిశీలించి, ఎంతమంది సిబ్బంది విధులకు హాజరయ్యారని,ఎంత మంది సిబ్బంది ఆబ్సెంట్ అయ్యారని ఆరా తీశారు. అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలన్నారు. హాస్పిటల్లో ఉన్న ల్యాబ్ను పరిశీలించారు. ఓ.పి రిజిస్టర్ను పరిశీలించి, ప్రతిరోజు ఎంతమంది పేషెంట్లు ఆస్పత్రికి వస్తున్నారని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎక్కువగా ఏ ఏ పేషెంట్లు వస్తున్నారని కలెక్టర్ అడగగా, జలుబు, దగ్గు వచ్చిన వారు వస్తున్నారని మెడికల్ ఆఫీసర్ తెలిపారు .మందుల స్టాక్ గురించి అడిగి తెలుసుకున్నారు.మందుల కొరతలేకుండా చూడాలని, అవసరమైన మందులను అందుబాటులో ఉంచాలన్నారు. ఆసుపత్రిలో ఎన్ని ప్రసవాలు జరుగుతున్నాయని ఆరా తీశారు. గర్భిణీలు డెలివరీ కోసం ప్రైవేట్ హాస్పటల్కు ఎందుకు వెళ్తున్నారని పేషెంట్ కుటుంబ సభ్యులకు కలెక్టర్ ఫోన్ చేసి అడిగి తెలుసుకున్నారు .ఆసుపత్రిలో వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటించాలని, లేకుంటే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఆసుపత్రిలో ఉన్నవార్డులను కలెక్టర్ పరిశీలించారు.హాస్పటల్ పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలన్నారు. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మెరుగైన సేవలు అందించాలని ఆసుపత్రి నిర్వహణ మెరుగ్గా ఉండాలన్నారు.

ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సుమలత ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ధరణిలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలి

**- కలెక్టర్ హనుమంతరావు ఆదేశాలు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో,జనవరి9, (వార్త వేదిక సూర్య):** ధరణిలో పెండింగ్ దరఖాస్తుల పరిష్కారానికి అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంత రావు సంబంధిత అధికారులను ఆదేశించారు.

గురువారం రోజున బొమ్మల రామారావులోని మండల తహసిల్దార్ కార్యాలయన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది అందరు తప్పకుండా సమయపాలన పాటించాలన్నారు. కుల , ఆదాయ ధ్రువీకరణ పత్రాలు జారీ చేయడం అలసత్వం వహించ కుండా త్వరగా ఇవ్వాలన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పెండింగులో లేకుండా పరిష్కరించాలన్నారు. ధరణి దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ధరణికి సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియరెన్స్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన ధరణి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. ధరణి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు.రెవెన్యూ అధికారులతో పాటు ఆపరేటర్లను కూడా వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఇప్పటివరకు ఎన్ని దరఖాస్తులు వచ్చాయని, వాటిలో ఎన్ని పరిష్కరించారు, ఇంకా ఎన్ని పెండింగ్ ఉన్నాయని ఆరా తీశారు. పెండింగ్ ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు ప్రణాళిక బద్ధంగా కృషి చేయాలని అధికారులకు సూచించారు. సక్సేషన్, పెండింగ్ మ్యూటేషన్ వంటి దరఖాస్తులను అవసరమైన రికార్డులు క్షుణ్ణంగా పరిశీలించి వెంటనే పరిష్కరించాలని, డేటా కరెక్షన్ దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టిన తర్వాతే పరిష్కరించాలని అన్నారు. రిజిస్ట్రేషన్ కోసం వచ్చిన రైతులతో కలెక్టర్ మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. మండలం కార్యాలయంలో వున్న మ్యాప్ ను పరిశీలించారు. ఈ కార్యక్రమంల మండల తహసిల్దార్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.





# పట్టణ కాంగ్రెస్ నూతన కమిటీ ఎన్నిక



**భూదాన్ పోచంపల్లి,జనవరి9, (వార్త వేదిక సూర్య):** పట్టణ కాంగ్రెస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు పట్టణ అధ్యక్షుడు భారత లవ కుమార్ గురువారం తెలిపారు. ఉపాధ్యక్షులుగా వనం వెంకటేశం, వంగూరి పాండు, మునుకుంట్ల చంద్రమౌళి, ప్రధాన కార్యదర్శిగా గునిగంటి వెంకటేశం గౌడ్, కోశాధికారిగా మోటి రాజు, కార్యదర్శులుగా కుక్క కుమార్,బిజిలి కుమార్, పెండెం కైలాసం, ఏనుగు మల్లారెడ్డి,సామల రాజిరెడ్డి, ముప్పిడి శ్రీనివాస్, కీర్తి సంజీవ, రుద్ర సూర్య ప్రకాష్, తాటి నరసింహ, కొండమడుగు భీమయ్య, సాహాయ కార్యదర్శులు కడవేరు హనుమంతు, తడక వెంకటేశం, తంగళ్ళ మల్లేష్, ఎస్ డి ఆజాద్, ఇట్ట మోయిన పాండు, వేముల నరేష్, జక్కి యాదగిరి, మద్ది గోవర్ధన్ రెడ్డి,లు ఎన్నికయ్యారు.



# నేడు ముక్కోటి ఏకాదశి వేడుకలు



**భూదాన్ పోచంపల్లి,జనవరి9, (వార్త వేదిక సూర్య):** మండలంలోని కనుముకులలో శ్రీ పద్మావతి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయం, పోచంపల్లిలో లక్ష్మీనారాయణ స్వామి దేవాలయాలలో శుక్రవారం వైకుంఠ (ముక్కోటి) ఏకాదశి కార్యక్రమాలు ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆలయ చైర్మన్ లు కోట పుష్పలత మల్లారెడ్డి, అంకం వినోద్ లు గురువారం తెలిపారు. ఈనెల 13న గోదా కళ్యాణం వైభవంగా జరుగునని, భక్తులందరూ ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# ఫస్ట్ ఎయిడ్ మెడికల్ హెల్త్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా సీత భాస్కర్



**భూదాన్ పోచంపల్లి,జనవరి9, (వార్త వేదిక సూర్య):** మండల ఫస్ట్ ఎయిడ్ మెడికల్ హెల్త్ అసోసియేషన్ నూతన అధ్యక్షుడిగా భూదాన్ పోచంపల్లికి చెందిన సీత భాస్కర్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

గురువారం పట్టణ కేంద్రంలోని రమాదేవి ఫంక్షన్ హాల్లో ఎన్నికల అధికారి జల్లా వెంకటేశం ఆధ్వర్యంలో మండల ఫస్ట్ ఎయిడ్ మెడికల్ హెల్త్ అసోసియేషన్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా కడవేరు వెంకటాద్రి, సురపల్లి బాలరాజు, ప్రధాన కార్యదర్శిగా వేముల రాఘవేందర్ , సహాయ కార్యదర్శి లుగా చిక్క మంగ, కళం దాస్ గోవర్ధన్, కోశాధికారిగా ఏలే హరి శంకర్, గౌరవ అధ్యక్షులుగా రుద్ర ధనం జయ, గౌరవ సలహాదారులుగా చిలువేరు రాములు, వేముల వెంకటేశం, సభ్యు లుగా ఆడెపు సిద్ధులు, బత్తుల ఉపేందర్, చిన్న పాక యాదగిరి, నరసింహారావు, కామెడీ మహేష్ లను ఎన్నుకున్నారు .

# మేఘా గ్యాస్ కంపెనీలో నిరవధిక సమ్మె

**వలిగొండ,జనవరి9, (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని సుంకిశాల గ్రామ పరిధిలో ఉన్న మెగా సిటీగ్యాస్ డిస్ట్రిబ్యూషన్ ప్రైవేట్ లిమిటెడ్ కంపెనీలో పనిచేసే



కార్మికులు గురువారం నిరవధిక సమ్మె ప్రారంభించినారు. ఈ సందర్భంగా కార్మికులు మాట్లాడుతూ నాలుగు సంవత్సరాల నుండి కంపెనీలో వర్కర్ గా పనిచేస్తూ ఉన్నాము, మాకు జీతాలు ఇప్పటివరకు పెంచలేదు, మేము చేసే పని ఒత్తిడి పెరిగింది, పని గంటలు పెరిగినాయి,

కానీ మాకు జీతాలు పెంచలేదు కావున మేము ,నిరవేదిక సమ్మె చేస్తున్నాము, కంపెనీ యజమాన్యానికి అనేకసార్లు విన్నవించుకున్న పట్టించుకోవట్లేదు, కంపెనీ యాజమాన్యం మా కార్మికులతో చర్చలు జరపాలని తెలిపినారు. ఈ నిరవధిక సమ్మెలో దాదాపు 150 మంది కార్మికులు పాల్గొన్నారు.








## బిజెపి మండల అధ్యక్షునిగా కైరంకొండ అశోక్

### - మున్సిపల్ అధ్యక్షురాలుగా కడారి కల్పన

**చౌటుప్పల్, జనవరి9, (వార్త వేదిక సూర్య):** చౌటుప్పల్ మండల బిజెపి నూతన అధ్యక్షునిగా మండలంలోని కొయ్యలగూడెం గ్రామానికి చెందిన పార్టీ సీనియర్ నాయకుడు కైరంకొండ అశోక్ ను నియమిస్తూ గురువారం పార్టీ నల్లగొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి నియామకం పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా అశోక్ మాట్లాడుతూ తనను నియమించిన జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి కి, సహకరించిన రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి కి, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మండలంలో పార్టీ బలోపేతం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని అశోక్ తెలిపారు.

#### చౌటుప్పల్ మున్సిపల్ అధ్యక్షురాలిగా కల్పన

చౌటుప్పల్ మున్సిపల్ బిజెపి అధ్యక్షురాలిగా లింగోజిగూడెం గ్రామానికి చెందిన కడారి కల్పన ఐలయ్య యాదవ్ ను పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ప్రకటించారు. ఈ సందర్భంగా కల్పన మాట్లాడుతూ తను నియమించిన జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డికి, సహకరించిన పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షుడు గంగిడి మనోహర్ రెడ్డి, యాదాద్రి భువనగిరి జిల్లా ఉపాధ్యక్షుడు రమణగోని శంకర్, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీలో పార్టీ అభివృద్ధి కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని ఆమె తెలిపారు.

## నూనె ముంతల విమల వెంకటేశ్వర్‌ని సన్మానించిన గుండాల కాంగ్రెస్ పార్టీ నాయకులు

**మోత్కూర్, జనవరి9, (వార్త వేదిక సూర్య):** మోత్కూర్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ గా నియాకమైన శ్రీ నూనె ముంతల విమల వెంకటేశ్వర్ ని సన్మానించిన గుండాల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ సందర్భంగా పార్టీ నాయకులు మాట్లాడుతూ విమల వెంకటేశ్వర్లు మరెన్నో ఉన్నత పదవులు ఉండాలని ప్రజా సేవ చేయాలని ఈ కార్యక్రమంలో గుండాల



టౌన్ అధ్యక్షులు అన్నపర్తి యాదగిరి కాంగ్రెస్ పార్టీ నాయకులు పొడి శెట్టి వెంకన్న అవును సాయి ప్రసాద్ మల్లేష్ నాగమల్లు ఐలయ్య రమేష్ యూత్ అధ్యక్షులు ప్రశాంత్ శ్రీకాంత్ సత్తయ్య పరశురాములు శ్రీనివాసు శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చల్లా విజయ్ రెడ్డి జన్మదిన వేడుకలు

**మోటకొండూరు,జనవరి9, (వార్త వేదిక సూర్య):**
ఇక్కుర్తి గ్రామంలో మోటకొండూరు మండలం బిఆర్ఎస్ మండల కోశాధికారి చల్లా విజయ్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు స్నేహితులు కేక్ కటింగ్ చేయించి శాలువాతో



సన్మానించి ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో గ్రామ యువజన నాయకులు చేమకూర రంజిత్ రెడ్డి ఐల్లి నరేష్ కందుల రమేష్ దాసరి నాగరాజ మహేష్ ఓరు గంటి ఉపేందర్. గవ్వల గణేష్ కందుల కృష్ణ కుమార స్వామీ దడిగే స్వామి అయిల్లి ఉపేందర్ కందుల పరుషరం బోడ హరి కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడికేంద్రాలకు దాతల సహాయం

**మోటకొండూరు,జనవరి9, (వార్త వేదిక సూర్య):**
అంగన్‌వాడి కేంద్రంలో దాతల సహకారంతో పిల్లలకు కావల్సిన వస్తువులు సమకూరు తున్నాయని చాడ ఆంగన్ వాడి టీచర్ పంతుల శోభ అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని చాడ గ్రామంలో గల అంగన్వాడీ కేంద్రంలో ఒకటి



,రెండు సెంటర్లకు చాడ గ్రామానికి చెందిన గుర్రాల రమేష్ తండ్రి అంజయ్య మంత్రి నాగరాజు తండ్రి రాములు అంగన్వాడి కేంద్రాలకు డోర్, వాటర్ బాటిల్స్ , కార్పెట్ లు అందించారు. ఈ సందర్భంగా దాతలను అంగన్వాడీ టీచర్లు సన్మానించారు సహకరించి నందుకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుర్రాల రాజు పాల్గొన్నారు.

# గోవులో సకల దేవతలు కొలువై ఉంటారు..

### గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలి - గో రక్షణ మహా పాదయాత్ర ప్రారంభం

### - పుష్పగిరి పీఠాధిపతి విద్యా శంకర భారతి మహాస్వామి

**చౌటుప్పల్, జనవరి9, (వార్త వేదిక సూర్య):**
గోవులో సకల దేవతలు కొలువై ఉంటారని, గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని పుష్పగిరి పీఠాధిపతి విద్యా శంకర భారతి మహాస్వామి కోరారు. చౌటుప్పల్ పట్టణంలోని శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయం నుండి గురువారం శ్రీ బాలకృష్ణ గురుస్వామి చేపట్టిన గో రక్షణ మహా పాదయాత్రను విద్యా శంకర భారతి మహాస్వామి కర కమలములచే జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవాలయంలో భక్తులను, గో ప్రేమికులను ఉద్దేశించి అనుగ్రహ భాషను చేశారు. గోమాతను రక్షించుకోలేకపోతే గండం పొంచి ఉంటుందని, తక్షణమే గోమాతను జాతీయ ప్రాణిగా ప్రకటించాలని, గోమయం, గోవు పాలు, గోవు పెరుగు, నెయ్యి, పంచగవ్యాల విశిష్టతను తెలియజేశారు. పంచగవ్యాలతో అనేక రోగాలను తొలగించుకోవచ్చని, గోమాతను పెంచుకున్న ప్రాంతంలో సుభిక్షత ఏర్పడుతుందని, గోవులో సకల దేవతలు కలిగి ఉంటారని, ముఖ్యంగా గోవు పొదుగులో మహాలక్ష్మి అమ్మవారు ఉంటారని ఇలా గోవిష్ఠతను భక్తులకు తెలియజేశారు. బాలకృష్ణ గురుస్వామి పాదయాత్ర నిర్విఘ్నంగా కొనసాగాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో చౌటుప్పల్ పురపాలక చైర్మన్ వెన్ రెడ్డి రాజు – సంధ్యా దంపతులు, దేవాలయం వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురు స్వామి, దేవాలయ కమిటీ అధ్యక్షులు కామిశెట్టి భాస్కర్ గురు స్వామి, మొగుదాల రమేష్ గౌడ్ – సాహితీ దంపతులు, సుర్వి నర్సింహా గౌడ్, ట్రినిటీ విద్యాలయాల చైర్మన్ కేవీబి కృష్ణారావు, ప్రిన్సిపల్ డాక్టర్ ఉజ్జిని మంజుల,



తూర్పాటి శంకర్ గురుస్వామి, స్వాములు చింతల సాయిలు, అంతటి రాము గౌడ్, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, పెద్దగోని రమేష్ గౌడ్, డాక్టర్ అనిల్ స్వామి, పల్సం రాజేష్ గౌడ్, వివిధ పార్టీల నాయకులు కంచరకుంట్ల గోవర్ధన్ రెడ్డి, దూడల బిక్షంగౌడ్, బిక్షమాచారి, ఉడుగు వెంకటేశం, ఉడుగు యాదయ్య, భాగ్యనగరం, చౌటుప్పల్ ప్రాంతం నుండి ప్రముఖ గో సేవకులు, గోభక్తులు, వివిధ సంఘాల నాయకులు, హిందూ బంధువులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# గాంధీజీ సిద్ధాంతాలను అనుసరించాలి : రాజేందర్ రెడ్డి

**చౌటుప్పల్, జనవరి9, (వార్త వేదిక సూర్య):**
గాంధీజీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ, గాంధీ జ్ఞాన్ ప్రతిష్టన్ సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి తెలిపారు. సంస్థలు రూపొందించిన 2025 నూతన సంవత్సరం క్యాలెండర్ ను చౌటుప్పల్ మండల కేంద్ర కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో స్థానిక మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు తో కలిసి సంస్థల చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా చైర్మన్ డాక్టర్ గున్న రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ మహాత్మా గాంధీ సిద్ధాంతాలను ప్రతి ఒక్కరు తమ యొక్క జీవితంలో అన్వయించుకుంటే సుఖ శాంతులతో ఆరోగ్యంగా ఉండవచ్చని అన్నారు. ముఖ్యంగా ప్రజలు సేంద్రియ వ్యవసాయం చేస్తూ భూమిని సంరక్షించుకుంటూ ప్రజలు తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని సూచించారు.

క్రిమిసంహారక మందులు, రసాయనాలతో పండించిన పంటలు తినడం వల్ల చిన్న పిల్లలకు సైతం షుగర్, బీపీలు వస్తున్నాయని, వయసుతో నిమిత్తం లేకుండా కొత్త కొత్త రోగాలు రావడం మనందరం గమనిస్తున్నామని, ఇప్పటికైనా ప్రజలంతా మేలుకొని సహజ, ప్రకృతి, గో ఆదారిత వ్యవసాయం చేసుకోవాలని, ప్రకృతిలో దొరికే ఆహార పదార్థాలు తినీ, కొద్దిపాటి వ్యాయామం చేస్తూ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ



సంతోషంగా ఉండాలని కోరారు. ప్రతి ఇంటిలో కూరగాయలు, పాలకొరకు ఆవులను పెంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా జన్యు మార్పిడి చేసిన బాయిలర్ చికెన్ , జెర్సీపాల ప్యాకెట్లు వాడకూడదని తెలిపారు.

మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు మాట్లాడుతూ గాంధీ గ్లోబల్ ఫ్యామిలీ చేస్తున్న కార్యక్రమాలు అభినందనీయమన్నారు, ఇకముందు నిర్మాణాత్మకమైన కార్యక్ర మాలు చేస్తూ క్షేత్ర స్థాయిలో కృషి చేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో మండల అధ్యక్ష, కార్యదర్శులు వెన్ రెడ్డి సంధ్య రాజు, డాక్టర్ ఉజ్జిని మంజుల, కోశాధికారి పోలోజు శ్రీలత, ఉపాధ్యక్షులు బొబ్బిళ్ళ సంధ్య మురళి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కేవీబి కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి యానాల ప్రభాకర్ రెడ్డి, కోఆర్డినేటర్స్ వై చైతన్యరెడ్డి, వై రాజశేఖర్ రెడ్డి, బి పవన్, సభ్యులు ఎం నీరజ, ఝాన్సీరాణి, పి జయశ్రీ, బి నీరజ, టి భవాని, నవనీత, సువర్ణలక్ష్మి, కీర్తన, పద్మ, ఐలమ్మ, శోభారాణి, శాలిని, అనూష, రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# అధికారికంగా ఫాతిమా షేక్ జయంతి

### ఫాతిమా షేక్ జయంతిని అధికారింగాక నిర్వహించాలని ఉత్తర్వులు జారిపట్ల హర్షం వ్యక్తం చేసిన మైనార్టీ అధ్యక్షులు ఆరిఫ్

**సంస్థాన్ నారాయణపురం,జనవరి9, (వార్త వేదిక సూర్య):**
ఆధునిక భారతదేశ మొట్టమొదటి శ్రీ మహిళా విద్యావేత్త ఫాతిమా షేక్ జయంతి వేడుకలను రాష్ట్రవ్యాప్తంగా మైనారిటీ గురుకులాల్లో అధికారికంగా నిర్వహించాలని ప్రభుత్వం జారీచేసిన సందర్భంగా చౌటుప్పల్ మండల కాంగ్రెస్ పార్టీ మైనార్టీ అధ్యక్షులు మహమ్మద్ ఆరిఫ్ హర్షం వ్యక్తం చేశారు.



అనంతరం ఆరిఫ్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి ముస్లిం మైనార్టీ మహిళా ఉపాధ్యాయురాలుగా పేరు ప్రఖ్యాతలు గడించిన ఫాతిమా షేక్ జయంతి వేడుకలను రాష్ట్ర వ్యాప్తంగా గల మైనారిటీ గురుకుల పాఠశాలలో మరియు కళాశాలలో జనవరి 09 న అధికరింకగా నిర్వహించాలని ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. మహిళల విద్యా వికాసానికి,అభ్యున్నతికి సామాజిక అవరోధాలను అధిగమించి సావిత్రి బాయి పూలేతో పాటు విద్య సంస్థలు నడిపిన తొలి ముస్లిం మహిళా ఫాతిమా షేక్ జయంతి సందర్భంగా వారికి ఘన నివాళులు అర్పించారు.





# పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

**ఆత్మకూరు ఏం జనవరి 10 వార్త వేదిక సూర్య**
మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే శ్రీ బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య కు ఆత్మకూరు మండల కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, గ్రామ ప్రజలు పెద్దఎతున్న ఘనస్వాగతం పలికారు. మొదటగా ఆత్మకూర్ మెయిన్ రోడ్డు నుండి హైస్కూల్ వరకూ చాలా ఏళ్ల కళ సహకారం చేయడం కోసం డబుల్ రోడ్డు (1.75 కోట్ల నిధులతో) శంకుస్థాపన చేశారు.ఆ తర్వాత గోదావరి జలాలతో ఆత్మకూర్ వీర్ల చెరువు నింప టం తో చెరువు వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించారు. పూజల అనంతరం ఆత్మకూర్ ప్రైమరీ స్కూల్ దగ్గర అంగన్వడి భవనం 12 లక్షల నిధులతోశంకుస్థాపన చేసి విద్యార్థుల తో మాట్లాడుతూ భోజనం ఎలా ఉంది, విద్య ఎలా నేర్పుతున్నారో అడిగి తెలుసుకున్నారు మంచిగా చదువుకొని తల్లి తండ్రులకు మంచి పేరుతేవాలన్నారు. పాఠశాలలో, వికలాంగు లుగా పాఠశాల, అంగన్వాడీని సందర్శించారు,ఆ తర్వాత ఆత్మకూర్ మరియు కొరటికల్ మధ్య నిర్మించిన చెక్ ను ప్రారంభించడం జరిగింది. అదేవిధంగా మొరిపిరాల నుంచి సింగారం వరకు 4.5 కోట్ల వ్యయంతో బిటి రోడ్డు ను శంకు స్థాపన చేయడం జరిగింది.కార్యక్రమం లో మోత్కూర్ వ్యవసాయ మార్కెట్ చేర్మెన్ నూనెముంతల విమల,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మా రెడ్డి,మాజీ ఎం పి పి తండా మంగమ్మ, మాజీ సర్పంచ్ జన్నాయి కోడె నగేష్ మార్కెట్ డైరెక్టర్లు పాశం వినోధ నర్సింహా గౌడ్ పట్టణ అధ్యక్షులు పోతగాని మల్లేశం గౌడ్ నాయకులు కందడి అనంతరెడ్డి, ముద్ద సాని సిద్దులు, కట్టేకొల హన్మంత్ గౌడ్ నాగం లక్ష్మారెడ్డి బత్తిని ఉప్పలయ్య గౌడ్ నోముల వెంకట్ రెడ్డి, సామ శ్రీనివాస్ రెడ్డి, ఐలయ్య, మధు,శంకరయ్య, ప్రభాకర్ రెడ్డి, జామ యాదయ్య, దొంతరాబోయిన నవ్య, ఏద్దు వెంకన్న, చిత్తర్ల అనిల్, యాస సుభాష్,ఐలయ్య, శ్రీను, కిరణ్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## క్రికెట్ టోర్నమెంట్స్‌లో విజేతగా నిలిచిన పద్మశాలి యువసేన

**సంస్థాన్ నారాయణపురం,జనవరి9, (వార్త వేదిక సూర్య):**
క్రీడారంగంలో తమ ప్రతిభను చాటిన పద్మశాలి యువసేన నారాయణపురం V/S అంబేద్కర్ యువజన సంఘం నారాయణపురం ఉత్కంఠ మ్యాచులో లి3 పరుగులతో విజయం సాధించిన పద్మశాలి యువసేన ఈ మ్యాచ్లో 43 పరుగులు చేసి ఉత్తమ ప్రదర్శన కనబరిచిన శ్రీరాములు కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు అందజేస్తున్న కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గుత్తా ప్రేమ్చందర్ రెడ్డి, యాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మంధుగుల బాలకృష్ణ ఈ యొక్క కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాచకొండ రమేష్ బాబు, నారాయణపురం బిజెపి పార్టీ నాయకులు మాజీ వార్డ్ నెంబర్ వంగరి రఘు, చిలివేరుపాల అంజయ్య, గునిగంటి రాజు, పాశం రాము, ఆర్గనైజర్లు, పద్మశాలి యువసేన టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.






# హ్యాండ్ బాల్ శిక్షణ శిబిరాన్ని సందర్శించిన మండల విద్యా అధికారి అంబటి అంజయ్య

**నల్లగొండ టౌన్, జనవరి 9(వార్తా వేదిక సూర్య):** కట్టంగూర్ మండలంలోని చెరువు అన్నారం హై స్కూల్ గ్రౌండ్ లో ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొనసాగుతున్న జూనియర్ బాలుర హ్యాండ్ బాల్ జట్టు శిక్షణ శిబిరాన్ని మండల విద్యా అధికారి అంబటి అంజయ్య మరియు నకిరేకల్ ఏవీఎం కళాశాల ప్రిన్సిపల్ కందాల స్వప్న శ్రీకాంత్ రెడ్డి సందర్శించి, జట్టులోని క్రీడాకారులను పరిచయం చేసుకొని , క్రీడాకారులకు పండ్లు, గుడ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి క్రీడాకారుడు కూడా ఒక లక్ష్యాన్ని ఎంచుకొని లక్ష్యసాధన కోసం కృషి చేయాలని క్రీడాకారులకు సూచించారు. ఈ నెల18 నుండి 20 వరకు కరీంనగర్ లో జరిగే రాష్ట్రస్థాయి హ్యాండ్ బాల్ క్రీడలలో ఉత్తమ ప్రతిభ కనబరిచి నల్లగొండ జిల్లాను ప్రథమ స్థానంలో నిలపాలని వారు క్రీడాకారులకు సూచించారు. హ్యాండ్ బాల్ శిక్షణ శిబిరానికి కందాల స్వప్న శ్రీకాంత్ రెడ్డి గారు 4000 రూపాయల ఆర్థిక





సహకారాన్ని అందించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు వారికి అభినందనలు తెలియజేశారు.

కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కందాల రమ,ఉమ్మడి నల్లగొండ జిల్లా హ్యాండ్ బాల్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి చింతకాయల పుల్లయ్య, పి ఆర్ టి యు కట్టంగూర్ మండల శాఖ ప్రధాన కార్యదర్శి సట్టు గోపి,ఉపాధ్యాయులు రామ్మోహన్ రెడ్డి ,శ్రీనివాస్, కోటిలింగం, నగేష్, లింగయ్య, సంపత్ కుమార్ మంగ ,ఏవీఎం వ్యాయామ ఉపాధ్యాయులు నిమ్మల శంకర్ మరియు పాఠశాల విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# నల్గొండలో మహిళా విద్యకు ప్రాధాన్యత కల్పించిన ఫాతిమా షేక్ జయంతి

**నల్లగొండ టౌన్, జనవరి 9(వార్తా వేదిక సూర్య):** మహిళలకు విద్య ద్వారానే సమాజం అభివృద్ధి పదంలో నడుస్తుందని నమ్మి, మహిళా విద్యాభివృద్ధికి కృషి చేసిన మహనీయురాలు అమ్మ ఫాతిమా షేక్ అని ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హాశం అన్నారు. గురువారం ఫాతిమా షేక్ జయంతి సందర్భంగా పెదగడియారం సెంటర్లో ఆమె చిత్రపటానికి ఆవాజ్ ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..అమ్మా ఫాతిమా షేక్ తన సోదరుడు మియాన్ ఉస్మాన్ షేక్ తో కలిసి పూణే లోని భిదేవాడి ప్రాంతంలో నివసించారు. మహాత్మా జోతిబా పూలే పోరాడుతున్న కులతత్వ%శీ% మరియు మనువాద ముష్కర విధానాల పై వ్యతిరేక చర్యల కారణంగా మహాత్మ జ్యోతిబా పులే తండ్రి, అతనిని అమ్మా సావిత్రి భాయి పూలేలను తన ఇంటి నుండి బహిష్కరించినప్పుడు, అమ్మా ఫాతిమా బేగం షేక్ వారికి తన ఇంట్లో ఆశ్రయమిచ్చారని అన్నారు. అప్పుడు వారు తమ లక్ష్య సాధనకు అమ్మా ఫాతిమా షేక్ ఇంట్లోనే ఫులే దంపతులు మహిళల కోసం మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించారు. అది అప్పట్లో సంచలనం గా నిలిచి నేడు మహిళా సాధికారత కు ఆదర్శంగా నిలిచింది. అమ్మా ఫాతిమా గ్రామాలకు వెళ్లి తమ ఆడపిల్లలకు విద్యను అందించడానికి అక్కడి ప్రజలను ప్రేరేపించారు. తరువాత, అదే పాఠశాలలో దళితులను కూడా చేర్చుకొని అందరితో సమానంగా బోధించారు. సమాజంలోని పితృ వ్యవస్థపై పోరాటం. తల్లిదండ్రులు తమ కుమార్తెల విద్యను ప్రోత్సహించడానికి గంటల తరబడి సలహా ఇవ్వడం మరియు కులతత్వానికి, మనువాద ముష్కర విధానాలకు వ్యతిరేకంగా కొత్త సమాజాన్ని స్థాపించే ప్రయత్నంలో అమ్మా ఫాతిమా షేక్ మహాత్మా ఫూలే దంపతులకు తన సంపూర్ణ సహకారాన్ని అందించారు. వర్ణ వ్యవస్థ, కుల




అహంకారం అధికంగా ఉన్న ఆ నాటి సమాజంలో సాంఘిక సమానత్వం సాధన, స్త్రీ విద్య వ్యాప్తి కోసం అమ్మా సావిత్రి భాయి పూలే చేస్తున్న కార్యక్రమాలలో అమ్మా ఫాతిమా షేక్ తన సంపూర్ణ సహకారం అందించారు. మరియు ప్రతి అడుగులో అడుగు జత కలిపి ముందుకు నడిచారని కొనియాడారు. అమ్మా ఫాతిమా షేక్ విద్య కోసం ప్రజలను చైతన్యపరిచేందుకు వెళ్ళినప్పుడు, చాలా సార్లు మనువాద ముష్కరులు, కుల, వర్ణ దురహంకారులు రాళ్ళు విసిరి సందర్భంలో అనేక సార్లు గాయాలయ్యాయి మరియు కొన్నిసార్లు పేడ కూడా విసిరివేశారు. ఆ విధంగా అమ్మా ఫాతిమా షేక్ అనేక కష్టనష్టాలను చవిచూశారు. అమ్మా ఫాతిమా షేక్ మొదటి మహిళా మొదటి మైనారిటీ ఉపాధ్యాయురాలిగా, సంఘ సంస్కర్తగా ఉన్నారు. మహిళలకు 1848 సంవత్సరంలో మొదటి పాఠశాలను అమ్మా ఫాతిమా షేక్ ప్రారంభించారు. భారత దేశం లో మొదటి బాలికల విద్యాలయమును 1848 లో పూనా నగరములో ఉస్మాన్ షేక్ నివాసం లో నెలకొల్పిన ధీర వనిత అమ్మా ఫాతిమా షేక్. అమ్మా ఫాతిమా షేక్ మరియు అమ్మా సావిత్రి భాయి పూలేతో పాటు ఆమె ఆడపడుచు సుగుణా భాయి కూడా బాలికా విద్యాలయములో బాలికలకు విద్య నేర్పేవారని అన్నారు.

ఈ కార్యక్రమంలో ఆవాజ్ నల్గొండ పట్టణ కార్యదర్శి ఎగ్బాల్ సాజిద్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం , ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మ, ఆవాజ్ సభ్యులు నగీన ,ఫాతిమా బేగం ,గౌసియా, వహీదాభి, పర్వీన్, ఎస్ కే బి బి, లతీఫ్, సుల్తాన్ ,రిజ్వాన్, లక్ష్మి రవీంద్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ కార్గో హమాలీలకు కూలి రేట్లు పెంచాలి : సిఐటియు

**నల్లగొండ టౌన్, జనవరి 9(వార్తా వేదిక సూర్య):** తెలంగాణ ఆర్టీసీ కార్గో లో ఎగుమతి దిగుమతులు నిర్వహిస్తున్న హమాలీలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచాలని తెలంగాణ ఆల్ హమాలీ వర్కర్స్ ఫెడరేషన్ సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నల్గొండ ఆర్టీసీ బస్సు డిపోలో కార్గో హమా లీలకు యూనియన్ సభ్యత్వం అందజేసారు. ఈ సందర్భంగా సత్తయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 92 బస్సు డిపోలలో సుమారు 4000 మంది కార్గో లో ఎగుమతి దిగుమతి పనులు అతి తక్కువ రేట్లకు పనిచేస్తున్నారని అన్నారు. పార్సెల్ సర్వీస్ ఆన్లైన్ పేరుతో గతంలో ఇస్తున్న కూలి రేట్లు కూడా తగ్గించారని ఆరోపించారు. అనేక సంవత్సరాలుగా చాలీచాలని కూలిరేట్లతో జీవనం జరుపుకుంటున్న హమాలీలకు పీఎఫ్, ఈఎస్ఐ,ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, కార్మికుల కుటుంబాలకు ఉచిత బస్సు పాస్ సౌకర్యం కల్పించాలని, బస్టాండ్లలో విశ్రాంతి గది కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఆర్టీసీ ఐడి కార్డు సంవత్సరానికి ఒకసారి మాత్రమే ఇవ్వాలని గతంలో ఇస్తున్న కూలి రేట్లు తగ్గించడం సరికాదని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కూలి రేట్లు పెంచి కుటుంబాలను



ఆదుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టిసి కార్గో హమాలీ వర్కర్స్ యూనియన్ (సీఐటీయూ) కార్యదర్శి కొంక అంజయ్య, కోశాధికారి నీలం నరసింహ, సభ్యులు కట్ట నరసింహ ,మల్లేష్, పులకరం మల్లికార్జున్, కొంక అశోక్, జోగు శంకర్ ,చాపల శీను, నరసింహ, కట్ట నాగయ్య, కొంక భిక్షం ,యాకాలపు శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# కనీస వేతనం 18,000 వేలు ఆశాలకు ఇవ్వాలి

### సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి : సిఐటియు

**నాంపల్లి మండలం (వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వం వివిధ సర్వేలు చేయించిన సందర్భంలో ఆశాలకు ఇస్తామన్న డబ్బులు వెంటనే ఇవ్వాలని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమౌళి తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ (సిఐటియు)మండల అధ్యక్షురాలు రమావత్ కవిత ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) మండల కమిటీ ఆధ్వర్యంలో నాంపల్లి మండల వైద్య అధికారి డాక్టర్ ఇస్త్రబికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ సందర్భంగా నాంపల్లి చంద్రమౌళి, రమావత్ కవిత, మాట్లాడుతూ మాట్లాడుతూ గత సంవత్సరం లెప్రసీ పల్స్ పోలియో సర్వేలు ప్రభుత్వ నిర్వహిస్తున్న వివిధ ఎగ్జామ్స్ సెంటర్ల దగ్గర



డ్యూటీలకు డబ్బులు ఇస్తామని పని చేయించుకొని ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. అన్ని రకాల పెండింగ్ డబ్బులు ప్రభుత్వం చెల్లించే వరకు కొత్తగా ఎలాంటి సర్వేలు చెయ్యొద్దని యూనియన్ నిర్ణయించిందని దాని ప్రకారం అనేక మండలాల్లో సర్వేలు చేయకుండా ఆపామని తెలిపారు. అధికారులు ఒత్తిడి చేసి ఆశలను భయభ్రాంతులకు గురిచేసి సర్వేలు చేయాలని చెప్పడం సరికాదని అన్నారు. కనీస వేతనం 18000 ఇవ్వాలని చాలీచాలని వేతనాలతో కుటుంబాలు గడపడం చాలా కష్టంగా ఉందని అన్నారు అధికారులు ప్రభుత్వానికి పెండింగ్ డబ్బులన్నీ చెల్లించాలని కోరకుండా ఆశాలను బెదిరింపులకు పాల్పడ వద్దని తెలిపారు.

మెడికల్ ఆఫీసర్ గారికి ఈ రోజు L.C.D.C సర్వే చేయం అని మరియు రేపు అనగా 10-01-2025 MLA గారి ఇంటి ముందు ధర్నా గురించి వినతిపత్రం ఇవ్వడం జరిగింది.

ఈ కార్యక్రమంలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) జిల్లా కమిటీ సభ్యురాలు కోరే లలిత, మండల కార్యదర్శి ఎద్దుల సునీత, అనిత, సునీత, రేణుక సైదమ్మ, భాగ్యమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల వయో పరిమితి పెంపు నిరుద్యోగులకు భారం

**నల్లగొండ టౌన్, జనవరి 9(వార్తా వేదిక సూర్య):** ప్రభుత్వ ఉద్యోగుల వయో పరిమితి పెంచడం నిరుద్యోగులకు భారమని డీవైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు రవినాయక్,మల్లం మహేష్ తెలిపారు. మిర్యాలగూడ లో గురువారం డీవైఎఫ్ఐ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. దేశంలో, రాష్ట్రంలో నిరుద్యోగం పెరిగిపోతున్న నేపథ్యంలో ప్రభుత్వ ఉద్యోగుల వయో పరిమితి పెంచడం వలన నిరుద్యోగం మరింత పెరిగే అవకాశం ఉందన్నారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో యువతకు ఇచ్చిన హామీలను అమలు పరచి ఉద్యోగ నోటికేషన్ ఇవ్వకపోగా ఉన్న ఉద్యోగులకు రిటైర్మెంట్ మరింత కాలం పొడిగించడం సరికాదన్నారు. దేశంలో,రాష్ట్రంలో ఖాళీగా ఉన్న పోస్టులను




వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో అర్హులైన నిరుద్యోగులందరికీ నెలకు 5 వేలు నిరుద్యోగ భృతి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో అధికారంలోకి వస్తే 6 గ్యారంటీలను అమలు చేస్తామని ప్రకటించారు. అందులో యువ వికాసం పేరుతో గ్యారంటీ ప్రకటించి సంవత్సరం పూర్తి అయినా కూడా పూర్తి స్థాయిలో యువతకు ఇచ్చిన హామీలను అమలు చేయడం లేదని అన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు. దేశంలో, రాష్ట్రంలో ప్రభుత్వ ఉద్యోగుల వయో పరిమితి పెంపు నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

లేని పక్షంలో డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో డీవైఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యుడు పతాని శ్రీను,జిల్లా కమిటీ సభ్యులు గూడ నాగేంద్ర ప్రసాద్,పట్టణ కార్యదర్శి పల్లా భిక్షం తదితరులు పాల్గొన్నారు.




# దేవరకొండ పట్టణంలో ఫాతిమా షేక్ 194వ జయంతి

**దేవరకొండ జనవరి 9, (వార్త వేదిక సూర్య):** ఫాతిమా షేక్ 194వ జయంతి ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ముస్లిం తొలి మహిళా ఉపాధ్యాయురాలు ఫాతిమా షేక్ 194వ జయంతిని స్థానిక దేవరకొండ బస్టాండ్ నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి ఫాతిమా షేక్ చిత్రపటానికి గురువారం నాడు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు ఈ సందర్భంగా టీజీ ఎంఆర్పిఎస్ జాతీయ నాయకులు కంబాలపల్లి వెంకటయ్య మాట్లాడుతూ మైనార్టీ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలుగా సావిత్రిబాయి పూలే గారితో కలిసి ముస్లింలకు దళిత మహిళలకు విద్యను బోధించిన సంఘసంస్కర్త భారత దేశంలో అనేక మతాలు ఆచారాలు కట్టుబాట్లు ఉన్న మహిళలు చదువుకునే హక్కు లేకుండా ఉండే సమయంలో ఆమె బడుగు బలహీన వర్గాలకు దళిత ముస్లింలకు విద్యనందించి సమ సమాజం స్థాపన కోసం నిరంతరం కృషిచేసిన మహనీయురాలని ఆయన కొనియాడారు ఈ కార్యక్రమంలో టీజీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎర్ర ఆంజనేయులు టి జీ ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి ఆరెకంటి ఏసు టీజీ ఎమ్మార్పీఎస్ దేవరకొండ నియోజకవర్గ ఇంచార్జ్ పోతే తం సహదేవుడు నియోజకవర్గ కన్వీనర్ ఎర్ర యాదగిరి మాతంగి శీను వి హెచ్ పి ఎస్ నాయకులు గుద్దేటి సైదులు శ్రీ రామదాసు వెంకటాచారి ఎమ్మార్పీఎస్ కొండమల్లేపల్లి మండల అధ్యక్షుడు అన్నే పాక సంజీవ పొట్ట ప్రభు జిల్లా లక్ష్మయ్య కొత్తపల్లి చిన్న లింగం అందుగుల సీతయ్య వస్కుల లక్ష్మయ్య తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# చట్టాలను కఠినతరం చేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడాలి

### జర్నలిస్ట్ ముకేష్ హత్యను తీవ్రంగా ఖండించిన జర్నలిస్టు పేరం సుభాష్

**నల్లగొండ టౌన్, జనవరి 9(వార్తా వేదిక సూర్య):** ఛత్తీస్ఘడ్ జిల్లాలో 120 కోట్ల నిధులతో వేస్తున్న రోడ్డు ప్రాజెక్టులో అవినీతి జరిగిందంటూ నిజాలను బయటపెట్టిన తరుణంలో ఓ జాతీయ మీడియా సంస్థలో ఫ్రీలాన్సర్ జర్నలిస్టుగా పనిచేస్తున్న ముకేష్ చంద్రాకర్ ను అత్యంత దారుణంగా హత్య చేయడాన్ని జర్నలిస్ట్ పేరం సుభాష్ తీవ్రంగా ఖండిస్తున్నట్లు ప్రకటన ద్వారా తెలిపారు. ఈ సందర్భంగా జర్నలిస్ట్ సుభాష్ మాట్లాడుతూ.. నిజాలను నిగ్గు తీసి ప్రజాస్వామ్యాన్ని కాపాడడంలో



జర్నలిజం పాత్ర వెలకట్టలేనిదని,కానీ దేశంలో రోజురోజుకు జర్నలిస్టులపై జరుగుతున్న దాడులను ఆపేందుకు కఠినతరమైన చట్టాలను తీసుకురావాలని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను కోరారు. జర్నలిస్టు ముకేశ్‌ను పాశవికంగా అంతమొందించిన కిరాతకులను, ఆ హత్యతో సంబంధం ఉన్న ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించి, జర్నలిస్టు ముఖేష్ కుటుంబానికి ప్రభుత్వాలు అండగా ఉండాలని విన్నవించారు.

# ఆరోగ్యానికి వ్యాయామం తప్పనిసరి

### - నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం

**నల్లగొండ టౌన్, జనవరి 9(వార్తా వేదిక సూర్య):** నార్కెట్‌పల్లి పట్టణంలోని అమ్మనబోలు రోడ్డులో నూతనంగా ఏర్పాటుచేసిన “మహదేవన్ జిమ్”ను గురువారం నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. ఈ సంద´ర్భంగా వారు మాట్లాడుతూ.. ఆరోగ్యానికి వ్యాయామం తప్పనిసరి అని అన్నారు. అనం తరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసి, కాసేపు జిమ్ పరికారలతో వ్యాయామం చేశారు..





# న్యూ బార్న్ బేబీ కలెక్షన్ షాపును ప్రారంభించిన నకిరేకల్ ఎమ్మెల్యే

**నల్లగొండ టౌన్, జనవరి 9(వార్తా వేదిక సూర్య):**

నకిరేకల్ పట్టణంలోని మెయిన్ రోడ్డులో పోలోజు మైనర్ బాబు నూతనంగా ఏర్పాటు చేసిన న్యూ బార్న్ బేబీ కలెక్షన్ షాపునునకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రారంభించారు. అనంతరం నిర్వాహకులకు శుభాకాంక్షలు తెలియజేసారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY







## సావిత్రిబాయి పూలే జయంతి ఉత్సవాల్లో పాల్గొన్న టీఎస్ యుటిఎఫ్ నాయకులు

**దేవరకొండ జనవరి 9 న్యూస్ (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం కొండమల్లేపల్లి మండల కేంద్రంలో గురువారం రోజున టీఎస్ యుటిఎఫ్ నల్గొండ జిల్లా శాఖ చేపట్టిన సావిత్రి బాయి పూలే జయంతి వారోత్సవాల్లో భాగంగా గురువారం రోజు కొండమల్లేపల్లి శాఖ ఆధ్వర్యంలో మండల పరిధిలోని మహిళా ఉపాధ్యాయులు అందరికీ స్థానిక ZPHS కొండమల్లేపల్లి నందు ఘనంగా సన్మానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య పాల్గొన్న మండల విద్యాధికారి ఆర్. నాగేశ్వరరావు టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు బక్క శ్రీనివాస్ చారి పాల్గొని మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే స్త్రీ విద్య కోసం చేసిన కృషిని వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షులు చేపూరి సంజీవ కుమార్ కార్యదర్శి జి చిన్న ముత్యాలు మండల ఇన్చార్జ్ ఎస్ భాను ప్రకాష్ సీనియర్ నాయకులు జనార్దన్ రెడ్డి గోవర్ధన్ రావు శ్రీదేవి శోభారాణి మరియు వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

### గుండాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆధ్వర్యంలో
## ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న, క్యాలెండర్ ఆవిష్కరణ

**గుండాల జనవరి9, (వార్త వేదిక సూర్య):** గురువారం గుండాల మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న, క్యాలెండర్ ఆవిష్కరణ గురువారం గుండాల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వ విప్ బీర్ల ఐలన్న, క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలన్న మాట్లాడుతూ నూతన సంవత్సరం అందరి జీవితాల్లో వెలుగులు నింపాలని నూతన సంవత్సరంలో ప్రజలందరి జీవితాల్లో వెలుగులు



నిండాలని ఆకాంక్షించారు గుండాల మండలంలో మాట్లాడారు కాలం అనంతమైనదని, కాలానికి అంతం లేదు, క్షణాలు, నిమిషాలు, గంటలు, రోజులు, వారాలు, నెలలు, సంవత్సరాలు, దశాబ్దాలు, శతాబ్దాలుగా, మనం కాలాన్ని విభజించి లెక్కలు వేసుకొని కొత్త సంవత్సరం, వస్తుందన్నారు. నూతన సంవత్సరం 2025 క్యాలెండర్ను మండల పరిధిలోని గుండాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ఏలూరు రామిరెడ్డి గుండాల టౌన్ పార్టీ అధ్యక్షుడు అనపర్తి యాదగిరి కాంగ్రెస్ నాయకులు పొడి శెట్టి వెంకన్న కులపర్తి భాస్కర్ మైస రమేష్ నాగమల్లు శ్రీను ఆవుల సాయి ఎలికట్టు ప్రశాంత్ మల్లేష్ ఐలయ్య తదితరులు పాల్గొని క్యాలెండర్ రిలీజ్ చేశారు.

### టియుటిఎఫ్ - 2025
## డైరీ, క్యాలండర్ ఆవిష్కరణ

**రామన్నపేట: జనవరి 9(వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టియుటిఎఫ్ ) 2025 సంవత్సరపు డైరీ, క్యాలండర్ ను మునిపంపుల కాంప్లెక్స్ ప్రదానోపాధ్యాయులు దొడ్డి స్వామి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని



SSC విద్యార్థులకు అల్పాహారం అందించాలని, ఉద్యోగ విరమణ పొందిన ఉద్యోగులకు రావాల్సిన బెనిఫిట్స్ ను తక్షణమే మంజూరు చేయాలని టియుటిఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కోశాధికారి పాల్వంచ హరికిషన్ కోరారు. ఈ కార్యక్రమంలో మంజుల, మనోహర్, రాయపాటి వెంకటేశ్వర్లు, త్రివేణి ప్రసాద్, రేవతి,, వసంత, మంజూల తదితరులు పాల్గొన్నారు.

### మోడల్ స్కూల్ ప్రవేశాలకు
## దరఖాస్తులు ఆహ్వానం

**భూదాన్ పోచంపల్లి, జనవరి9, (వార్త వేదిక సూర్య):**
మున్సిపాలిటీ పరిధిలోని మోడల్ స్కూల్ లో అడ్మిషన్లు పొందుటకు ఆన్లైన్ లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ నవీన్ కుమార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. 2025-26 విద్యా సంవత్సరానికి గాను 6 నుండి 10వ తరగతి వరకు అడ్మిషన్ల కోసం ఈనెల ఆరవ తేదీ నుండి ఫిబ్రవరి 28 వరకు ఆన్లైన్లో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఎస్సీ ఎస్టీ బీసీ ఈడబ్ల్యూఎస్ విద్యార్థులకు 125 రూపాయలు, ఇతర విద్యార్థులకు 200 రూపాయలు ఆన్లైన్లో పరీక్ష ఫీజు చెల్లించాలని సూచించారు. పరీక్షకు సంబంధించిన హాల్ టికెట్లు ఆన్లైన్లో ఏప్రిల్ మూడో తేదీ నుండి డౌన్లోడ్ చేసుకోవచ్చని పేర్కొన్నారు. ఆరవ తరగతి విద్యార్థులకు ఏప్రిల్ 13న ఉదయం 10 నుండి 12 గంటల వరకు, అడ్మిషన్ టెస్ట్ నిర్వహిస్తారని అదేరోజు మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు ఏడవ తరగతి నుండి పదవ తరగతి విద్యార్థుల వరకు అడ్మిషన్ టెస్టు నిర్వహిస్తారని ప్రిన్సిపల్ తెలిపారు.

# గ్రామాల అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తా : ఎమ్మెల్యే బాలు నాయక్

**దేవరకొండ,జనవరి9, (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం నేరేడుగొమ్ముమండలంలోని తిమ్మాపురం నుండి శాకవెళ్ళి వరకు రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డితో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ప్రతి గ్రామానికి, తండాకు సీసీ & బీటీ రోడ్డు వేయడమే తమ లక్ష్యమని అన్నారు.

అధికారులు కార్యాలయాల్లో కూర్చోకుండా క్షేత్రస్థాయిలో రోడ్లను పరిశీలించి,తమకు నివేదిక ఇస్తే నిధులు మంజూరు చేసి అభివృద్ధి చేద్దామని అధికారులకు సూచించారు. అధికారులు, ప్రజలు సహకరిస్తే మరింత ఉత్సాహంగా పనిచేస్తామన్నారు.

దేశం మొత్తంలో తెలంగాణ వైపే చూసే విధంగా



అభివృద్ధి చేసి చూపిస్తామని అన్నారు. కాంగ్రెస్‌కు ఓటు వేసి మోసపోయామని ప్రజలు అనుకుంటున్నట్టు ఇటీవల కేటీఆర్ అనడం సిగ్గుచేటని అన్నారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్, మండల పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య తిమ్మాపురం PACs చైర్మన్ కొంద్ర శ్రీశైలం యాదవ్, కొండమల్లేపల్లి పి ఎస్ సి హెచ్ చైర్మన్ డాక్టర్ వేణుధర్ రెడ్డి, దేవరకొండ మాజి ఎంపీపీ జాని యాదవ్,సీనియర్ నాయకులు పాప నాయక్, సురేందర్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,మాజి ఎంపీటీసీలువెంకటయ్య,మాజి సర్పంచులు,ప్రజా ప్రతినిధులు , వివిధ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు,యువ నాయకులు బాబు రామ్ నాయక్, సుభాష్ నాయక్, మకాట్ లాల్,రమేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన

**కార్యక్రమంలో పాల్గొన్న నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, దేవరకొండ ఎమ్మెల్యే బాలు నాయక్**



**దేవరకొండ,జనవరి9, (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం చందంపేట మండలం డిండి PWD%రోడ్డు నుంచి వీరన్నగూడెం వరకు రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి గారితో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం నుంచి నిధులను మంజూరు చేయించి, పనులను చేపడుతున్నట్లు ఎమ్మెల్యే బాలు నాయక్ తెలిపారు.

రోడ్డు పనులను నాణ్యతతో చేపట్టి వేగవంతంగా పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు నల్గొండ ఎంపి రఘువీర్ రెడ్డి సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ ప్రాంతాల అభివృద్ధి కోసం కృషి చేస్తుందని, గ్రామాల్లో సీసీ రోడ్లు నిర్మాణంలో పనులు మెరుగుపడతాయన్నారు. గ్రామాల అభివృద్ధి కోసం సీఎం రేవంత్ రెడ్డి గారు కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి ప్రత్యేక చొరవ తీసుకోవడం అభినందనీయమన్నారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మాజి మార్కెట్ కమిటీ చైర్మన్ ముక్కామల వెంకటయ్య గౌడ్,కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు బధ్య నాయక్, PACs చైర్మన్ శ్రీశైలం యాదవ్, డాక్టర్ వేణుధర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ,జిల్లా యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు కొర్ర రాంసింగ్,మాజీ జడ్పీటీసీ బుజ్జి లచ్చిరామ్, మాజీ ఎంపీపీలు ముత్యాల సర్వయ్య, ఏడ్పుల గోవిందు, మహిళ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు లోకసాని మన్మథ రెడ్డి, మాజీ సర్పంచులు ఇస్లావత్ బాలాజి, డొండేటి మల్లారెడ్డి,గోసుల అనంతగిరి, శంకర్ రావు, కొర్ర రమేష్, ఎంపీటీసీ లు నోముల మల్లయ్య, ముత్యాల చంద్ర శేఖర్, మోతిలాల్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు రమావత్ రాజ్యలక్ష్మి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రామావత్ సాయి, మాజీ కో ఆప్షన్ సభ్యులు సాదిక్, సాదికొద్దీన్, తిరుపతి రెడ్డి, నరేందర్ రెడ్డి, కర్ణకర్, ప్రభాకర్, పాండు నాయక్, వెంకటయ్య, మరియు సంభందిత అధికారులు పాల్గొన్నారు.

# పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమంలో నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డితో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్

**దేవరకొండ,జనవరి9, (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం డిండి (గుండ్లపల్లి) మండల కేంద్రంలోని అంగడి బజార్ లో సెంట్రల్ లైటింగ్ తో కూడిన రోడ్డు నిర్మాణ పనుల శంకుస్థాపన కార్యక్రమం అలాగే తహశీల్దార్ కార్యాలయంలో కళ్యాణలక్ష్మి మరియు షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం అనంతరం డిండి మండల కేంద్రంలో స్త్రీ నిధి & మత్స్య శాఖల ద్వారా సబ్సిడీతో ఏర్పాటు చేసిన సంచార చాపల విక్రయ వాహనం పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డితో కలిసి పాల్గొన్న దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ ఎమ్మెల్యే మాట్లాడుతూ గత ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దుకుంటూ ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందన్నారు.

తాను శాసన సభ్యునిగా గెలిచిన అనతి కాలంలోనే దేవరకొండ నియోజకవర్గంలో పాటు గుండ్లపల్లి మండలాన్ని ఎంపి రఘువీర్ రెడ్డి మరియు జిల్లా మంత్రుల సహకారంతో అన్ని రంగాలలో అభివృద్ధి చేసేందుకు తాను శాయశక్తుల కృషి చేస్తున్నానని అన్నారు. నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి మరియు జిల్లా మంత్రుల సహకారంతో డిండి ఎత్తిపోతల పథకానికి పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంలో భాగంగా నిర్మించిన ఏదుల రిజర్వాయి నుంచి నీటిని డిండికి తీసుకోవడానికి మంత్రి వర్గం ఆమోదించింది అన్నారు.ఇటీవల కాలంలో గిరిజన తండాలకు మంచినీటి సౌకర్యంతో పాటు గ్రామాలలో సిసి రోడ్లను మంజూరు చేసి నిర్మాణ పనులకు శంకుస్థాపన చేయడం జరిగిందని అన్నారు. అదేవిధంగా అన్ని గ్రామాలలో మౌలిక వసతులను







ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలుగా కృషి చేస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే జరుగుతుందని అభివృద్ధికి కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలందరూ అండగా నిలవాలని కోరారు.

అనంతరం డిండి మండల కేంద్రంలో స్త్రీ నిధి %డ% మత్స్య శాఖల ద్వారా సబ్సిడీతో ఏర్పాటు చేసిన సంచార చాపల విక్రయ వాహనం నల్గొండ ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి తో కలిసి పంపిణీ చేయడం జరిగింది.

తదనంతరం తహశీల్దార్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కళ్యాణ లక్ష్మి మరియు షాది ముబారక్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమంలో పాల్గొని ,అర్హులైన లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేయడం జరిగింది.

అలాగే మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నమూనా పనులను శంకుస్థాపన చేయడం జరిగింది.

ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ చైర్మన్ నాయిని జమున మాధవ రెడ్డి, నల్గొండ పార్లమెంట్ కోఆర్డినేటర్ సిరాజ్ ఖాన్,మండల బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దొంతినేని వెంకటేశ్వర్ రావు,డిండి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నల్లవెల్లి రాజేష్ రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్, పిఏసిఎస్ చైర్మన్ తూమ్ నాగార్జున రెడ్డి, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు కొర్ర రాంసింగ్ నాయక్,నియోజక వర్గ అధ్యక్షులు కిన్నెర హరికృష్ణ, PD శేఖర్ రెడ్డి, మత్స్య శాఖ అధికారి చారితా, DE,తహసీల్దార్, ఎంపిడిఓ,యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు గడ్డమిది సాయి ఉపాధ్యక్షులు వెన్నెల, ప్రధాన కార్యదర్శి మీసాల రజినీకాంత్ మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రేఖ్య నాయక్, వెంరెడ్డి వెంకట్ రెడ్డి, తూమ్ బుచ్చి రెడ్డి, బొల్లె శైలేష్,తూమ్ సుమిత్ రెడ్డి, శశిదర్ రెడ్డి, దొంతినేని నాగేశ్వర్ రావు, మాజీ సర్పంచ్ లక్ష్మి,పెర్వల జంగారెడ్డి, గుర్రం రాములు, బాధమోని శ్రీనివాస్ గౌడ్, వంకశ్వరం వెంకటయ్య, మీసాల రామ చంద్రయ్య, పొలం లక్ష్మణ్, పోలా వెంకటేష్, యాసని హన్మంత్ రెడ్డి, విష్ణు వర్ధన్ రెడ్డి, జంగా గిరీష్, మహ్మద్ అలీ, గోపాల్, జంతుక వెంకటయ్య, నల్లవెల్లి దామోదర్ రెడ్డి, బొడ్డుపల్లి లక్ష్మయ్య, గోపాల్ రావు, భగవంత రావు, యాదగిరి రావు, ఆనంద్ రెడ్డి,మైనార్టీ నాయకులు రహీమ్, ఉమర్, ఖాదర్, కయ్యూమ్, షబ్బీర్, రాత్లావత్ ధర్మ నాయక్,గోపాల్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# లాటరీలు ఎంపికైన వారికి డబల్ బెడ్ రూమ్ వెంటనే స్వాధీన పరచాలి

### 5వ రోజు పలు ప్రజాసంఘాల మద్దతు

**నల్లగొండ టౌన్, జనవరి 9(వార్తా వేదిక సూర్య):** నల్గొండ పట్టణంలో ప్రభుత్వం లాటరీ ద్వారా ఎంపిక చేసిన లబ్ధిదారులకు వెంటనే స్వాధీన పరచాలని ఆవాజ్ జిల్లా కార్యదర్శి సయ్యద్ హాశం, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున, సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు తుమ్మల పద్మలు డిమాండ్ చేశారు.

గురువారం పెదగడియారం సెంటర్లో డబల్ బెడ్ రూమ్ సాధన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న 5వ రోజు రిలే నిరాహార దీక్షల కు ఆవాజ్, సిఐటియు, కెవిపిఎస్, ఐద్వా సంఘాలు మద్దతు ప్రకటించాయి. ఈ సందర్భంగా ఆ సంఘాల నాయకులు మాట్లాడుతూ.. ప్రభుత్వాలు కోట్లాది రూపాయలు పెట్టి పేదల కోసం ఇల్లు నిర్మించి లాటరీ ద్వారా ఎంపిక చేసి స్వాధీనపరచకపోవడం సిగ్గుమాలిన చర్య అని అన్నారు. గత ప్రభుత్వం నిర్మించిన పంపిణీ చేయలేకపోయిందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం






దాటిన మౌలిక సదుపాయాలు కల్పించి ఎందుకు స్వాధీన పరచడం లేదు తెలుపాలని ప్రశ్నించారు. గత ప్రభుత్వాలు చేసిన పనులు అనేకం కొనసాగిస్తున్నప్పటికీ పేదలకు ఉపయోగపడే డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కు ఎందుకు నిధులు కేటాయించి పంపిణీ చేయడం లేదని ప్రశ్నించారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనా కమిటీ పిలుపుమేరకు జనవరి 26 నాటికి పంపిణీ జరగకపోతే ఫిబ్రవరి ఒకటి తర్వాత లబ్ధిదారులతో కలిసి స్వాధీనం చేసుకునే పేదలకు ప్రజా సంఘాలు అండగా ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలో డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ కన్వీనర్ అవుట.రవీందర్ ,వివిధ ప్రజా సంఘాల నాయకులు సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం, జిల్లా సహాయ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య , పట్టణ నాయకులు అద్దంకి నరసింహ, కోట్ల అశోక్ రెడ్డి, కెవిపిఎస్ జిల్లా సహాయ కార్యదర్శులు గాదె నరసింహ, బొల్లు రవీందర్, ఆవాజ్ పట్టణ కార్యదర్శి ఎగ్బాల్ సాజిద్, లబ్ధిదారులు ఎస్కే లతీఫ్ నగీన లక్ష్మీ ఫాతిమా బేగం సుజాత రవీంద్రమ్మ రేణుక సుల్తాన్ యాదమ్మ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# పెండ్లిపాకులలో ఎమ్మార్పీఎస్ నూతన కమిటీ ఎన్నిక

**దేవరకొండ,జనవరి9, (వార్త వేదిక సూర్య):** ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ గారి ఆదేశాల మేరకు " లక్ష డబ్బులు – వేల గొంతులు" పిలుపులో భాగంగా దేవరకొండ నియో జక వర్గం కొండమల్లేపల్లి మండలం పరిధిలో గురు వారం నాడు పెండ్లిపాకుల గ్రామంలో కొండమల్లేపల్లి ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులు ఎద్దుల ఎల్లయ్య గారి ఆధ్వర్యంలో గురువారం రోజున కొండ మల్లేపల గ్రామంలో పెండ్లిపాకుల గ్రామంలో కమిటీ వేయడం జరిగింది. గౌరవ



అధ్యక్షులుగా మాజీ ఎంపీటీసీ వస్కుల మహేష్ మాదిగ, గ్రామ శాఖ అధ్యక్షులు వస్కుల కృష్ణయ్య మాదిగ, ఉపాధ్యక్షులు వస్కుల చింటూ మాదిగ, కార్యదర్శి కూర అనిల్ మాదిగ, సహాయ కార్యదర్శి కోకల ఉపేందర్ మాదిగ, కోశాధికారి వసుకుల అనిల్ మాదిగలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రచార కార్యదర్శి ఆదిరాల రమేష్ మాదిగ, మండల సహాయ కార్యదర్శి కూర సాలయ మాదిగ, ఇద్దయ్య మాదిగ, శ్రీకాంత్ మాదిగ, రవి శేఖర్ మాదిగ, వినోద్ మాదిగ, రామస్వామి మాదిగ ఏడవ తేదీన జరగబోయే మాదిగ లక్ష డబ్బులు వేయి గొంతులు ప్రదర్శనలు వేలాదిమంది మాదిగలు పాల్గొని ఆ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల అధ్యక్షులు ఎదురులేని మాదిగలకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో మాదిగ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## దొంగతనాల నివారణ, సైబర్ నేరాలపై అవగాహన

**నల్లగొండ టౌన్, జనవరి 9(వార్తా వేదిక సూర్య):** నల్లగొండ యస్.పి శరత్ చంద్ర పవర్ ఐపిఎస్ ఆదేశాలతో నల్గొండ రూరల్ పోలీసు స్టేషన్ ఎస్ఐ సైదబాబు మరియు సిబ్బంది నల్గొండ రూరల్ పిఎస్ పరిధిలోని గ్రామాలు, కాలనీలలో దొంగతనాలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు మరియు సైబర్ నేరగాళ్ల వివిధ రూపాల్లో దొంగతనాలు చేయించున్న తీరు గురించి క్లుప్తంగా గ్రామాల మరియు కాలనీల ప్రజలకి సమావేశాలు నిర్వహించి అవగాహన కల్పించారు. ఎవరైనా అనుమానాస్పద పద్ధతి లొ కనపడితే ట 8712670177 ఊ మరియు 8712667677 కి కాల్ చేయమని తెలియజేయాలని కోరారు.

# సంతృప్తికరంగా నా కెరీర్ సాగుతోంది - కేకే



గీత రచయితగా తన ప్రస్థానం చాలా సంతృప్తికరంగా సాగుతోందని అన్నారు ప్రముఖ లిరిసిస్ట్ కేకే(కృష్ణకాంత్). గతేడాది రాసిన పాటలన్నీ ఛాట్ బస్టర్స్ కావడం సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. తెలుగుతో పాటు తమిళ, మలయాళ డబ్బింగ్ మూవీస్ కు మ్యూజిక్ లవర్స్ ను మెప్పించే పాటలు రాసే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నానని ఆయన అన్నారు. రీసెంట్ ఇంటర్వ్యూలో లిరిసిస్ట్‌గా తన అనుభవాలను పాత్రికేయులతో పంచుకున్నారు కేకే.

గీత రచయితగా చాలా సంతృప్తిగా ఉన్నాను. గతేడాది నాకు అద్భుతంగా గడిచింది. మంచి పాటలు రాసే అవకాశం వచ్చింది. నేను ఉద్యోగం వదులుకుని పాటల రచయితగా పేరు తెచ్చుకోవాలని వచ్చిన లక్ష్యం నేరవేరిందినే సంతృప్తి కలుగుతోంది. నేను లాస్ట్ ఇయర్ రాసిన పాటలు, డబ్బింగ్ సినిమా పాటలతో సహా ఛాట్ బస్టర్స్ అయ్యాయి. మ్యూజిక్ లవర్స్ ను ఆకట్టుకుని వైరల్ గా మారాయి.

ఇటీవల పాన్ ఇండియా మూవీస్ కు ఎక్కువగా పాటలు రాస్తున్నాను. పాన్ ఇండియా మూవీస్ కు పాటలు రాయడం నాపై ఒత్తిడి పెంచడం లేదు. సలార్, రాధే శ్యామ్ లాంటి పాన్ ఇండియా మూవీస్ కు పాటలు రాసినప్పుడు తెలుగులో రాసిన పాటను, ఇంగ్లీష్ లోకి ట్రాన్స్ లేట్ చేసి దాన్ని ఇతర భాషల లిరిక్ రైటర్స్ కు పంపాలి. వాళ్లు అది చూసి వాళ్ల వెర్షన్ లో రాస్తారు. పాన్ ఇండియా మూవీస్ వల్ల ఇదొక్కటే అదనపు వర్క్ అవుతోంది.


ఒక సినిమాకు పాటలు రాయడానికి కథ మొత్తం తెలిస్తే రైటర్ కు అడ్వాంటేజ్ ఉంటుంది. నేను సింగిల్ కార్డ్ రాసిన సినిమాలు పడి పడి లేచె మనసు, సీతారామం(ఐదు పాటలు), సలార్, రాధే శ్యామ్ పాటలన్నీ సూపర్ హిట్ అయ్యాయి. సింగిల్ కార్డ్ రాసిన చిత్రాలన్నీ నాకు లిరిక్ రైటర్ గా మంచి సంతృప్తిని అందించాయి. కేవలం పాట సందర్భం మాత్రమే కాకుండా కథ మొత్తం తెలియడం వల్ల ముందు పాటలో రాసిన పదాలను అవాయిడ్ చేసే అవకాశం లభిస్తుంది.



## సోషల్ మీడియాలో నిధికి వేధింపులు

సోషల్ మీడియా ద్వారా తనను వేధిస్తున్న వ్యక్తిపై సైబర్ క్రైమ్ లో కంప్లైంట్ చేసింది హీరోయిన్ నిధి అగర్వాల్. సదరు వ్యక్తి తనను చంపేస్తానంటూ సోషల్ మీడియాలో కామెంట్స్ పంపిస్తున్నాడని కంప్లైంట్ లో నిధి పేర్కొంది. ఈ వ్యక్తి తనతో పాటు తనకు ఇష్టమైన వారిని టార్గెట్ చేస్తూ బెదిరింపులకు పాల్పడుతున్నట్లు నిధి అగర్వాల్ సైబర్ క్రైమ్ పోలీసులకు తెలిపింది. ఈ వ్యక్తి బెదిరింపుల వల్ల తాను మానసికంగా ఒత్తిడికి లోనవుతున్నానని, సదరు నిందితుడిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని నిధి అగర్వాల్ తన ఫిర్యాదులో కోరింది. ప్రస్తుతం సైబర్ క్రైమ్ పోలీసులు నిధి అగర్వాల్ కంప్లైంట్ తీసుకుని, విచారణ చేపట్టారు. కెరీర్ పరంగా నిధి అగర్వాల్ కు ఈ ఏడాది ఎంతో ప్రత్యేకమైనదిగా చెప్పుకోవచ్చు.

# 'బ్రహ్మా ఆనందం' నుంచి క్యూట్ లవ్ లిరికల్ సాంగ్



మళ్లీ రావా, ఏజెంట్ సాయి శ్రీనివాస ఆత్రేయ, మసూద వంటి సూపర్ డూపర్ హిట్ చిత్రాలతో 100% సక్సెస్ రేటుని సాధించి అందరి దృష్టిని ఆకర్షిస్తోన్న బ్యానర్ స్వధర్మ్ ఎంటర్‌టైన్‌మెంట్ బ్యానర్ నుంచి రానున్న నాలుగో సినిమా 'బ్రహ్మా ఆనందం'. హాస్య బ్రహ్మ పద్మశ్రీ అవార్డ్ గ్రహీత బ్రహ్మానందం, ఆయన కుమారుడు రాజా గౌతమ్ ప్రధాన పాత్రల్లో నటించిన ఈ చిత్రంలో ప్రియా వడ్లమాని, ఐశ్వర్య హొలాక్కల్ హీరోయిన్స్ నటించారు. శ్రీమతి సావిత్రి, శ్రీ ఉమేష్ కుమార్ సమర్పకులుగా డెబ్యూ డైరెక్టర్ ఆర్.వి.ఎస్.నిఖిల్ దర్శకత్వంలో రాహుల్ యాదవ్ నక్కా ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. యూనిక్ ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రం ప్రేక్షకులను అలరించటానికి సిద్ధమవుతోంది. 'బ్రహ్మా ఆనందం' మేకర్స్ ప్రమోషన్స్‌లో జోరు పెంచారు. అందులో భాగంగా గురువారం ఈ సినిమా నుంచి 'ఆనందమాయే..' అనే లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. శాండిల్య పీసపాటి సంగీత సారథ్యం వహిస్తోన్న ఈ పాటను శ్రీసాయి కిరణ్ రాయగా, మనీషా ఈరబత్తిని, యశ్వంత్ నాగ్ ఆలపించారు. పాటను గమనిస్తే.. ఇది క్యూట్ లవ్ సాంగ్ . ఇందులో హీరోపై తన ప్రేమను హీరోయిన్ అందంగా వివరిస్తుంటే, హీరో మాత్రం తనకు డబ్బు మీదున్న ప్రేమ, అవసరాన్నిపాటగా పాడుకుంటున్నారు.

## స్పోర్ట్స్ | SPORTS



# బెంగాల్ జట్టు ఆటగాళ్లకు భారీ నజరాను ప్రకటించిన బెంగాల్ ప్రభుత్వం

రీసెంట్ గా జరిగిన ఓ ప్రతిష్టాత్మక ట్రోఫీలో ఆ జట్టు రికార్డ్ స్థాయిలో 33వ సారి విజయాన్ని అందుకుంది. దీంతో ప్రభుత్వం ఆ జట్టులోని 22 మంది ఆటగాళ్లకు భారీ నజరానాతో పాటు పోలీస్ ఉద్యోగాలను ప్రకటించింది. సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ ఛాంపియన్‌షిప్ టైటిల్ ను ముద్దాడిన బెంగాల్ జట్టు ఆటగాళ్లకు ఆ రాష్ట్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. వారికి భారీ నజరాను ప్రకటించడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగాలను అందించనున్నట్లు తెలిపింది. ఈ నేషనల్ ఫుట్ బాల్ ఛాంపియన్ షిప్ టోర్నీలో బెంగాల్ జట్టు రికార్డు స్థాయిలో 33వసారి ట్రోఫీని గెలుచుకుంది. ఈ సందర్భంగా గెలిచిన జట్టులోని ఆటగాళ్లకు పోలీస్ విభాగంలో ఉద్యోగాలను ఇస్తున్నట్లు అక్కడి ప్రభుత్వం ప్రకటించింది. ప్లేయర్స్ ను అసిస్టెంట్ సబ్ ఇన్‌స్పెక్టర్ (ఏఎస్ఐ)లుగా నియమించనున్నట్లు తెలిపింది. సంతోష్ ట్రోఫీ విజేతలకు తాజా సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బెంగాల్ క్రీడా శాఖ మంత్రి అరూప్ బిశ్వాస్ ఈ విషయాన్ని అధికారికంగా తెలిపారు. జట్టులోని మొత్తం 22 మంది ఆటగాళ్లకు ఉద్యోగాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఈ నియామకాలకు సంబంధించిన ప్రక్రియ కూడా పూర్తైందని చెప్పుకొచ్చారు. ఇంకా జట్టులోని సభ్యులందరికీ రూ.50 లక్షల నజరానా కూడా ప్రకటించారు. కాగా, ఇటీవలే హైదరాబాద్ గచ్చిబౌలి స్టేడియం వేదికగా సంతోష్ ట్రోఫీ ఫైనల్ జరిగింది. ఈ తుది పోరులో 1-0 తేడాతో కేరళను ఓడించి బెంగాల్ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తూ రికార్డు స్థాయిలో 33వ సారి ప్రతిష్టాత్మక సంతోష్ ట్రోఫీ ఫుట్‌బాల్ టోర్నీలో విజేతగా నిలిచింది.

# ఇంగ్లండ్ సిరీస్‌తో జట్టులోకి షమీ రీఎంట్రీ!

## వైద్య బృందం పర్యవేక్షణలో షమీ



టీమ్?ఇండియా అభిమానులకు గుడ్ న్యూస్. ఛాంపియన్స్ ట్రోఫీ కంటే ముందు జరిగే ఇంగ్లండ్?తో వన్డే సిరీస్?కు టీమ్?ఇండియా పేసర్ మహ్మద్ షమీ అందుబాటులో ఉంటాడని తెలుస్తోంది. 2023 నవంబరులో జరిగిన ప్రపంచకప్ ఫైనల్ తర్వాత జట్టుకు దూరంగా షమీ ఇంగ్లండ్?తో సిరీస్?తో రీఎంట్రీ ఇచ్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. కాగా, ఫిబ్రవరి 6 నుంచి భారత్, ఇంగ్లండ్ జట్ల మధ్య వన్డే సిరీస్ ప్రారంభం కానుంది. కుడి మడమకు శస్త్రచికిత్స చేయించుకున్న షమీని నేషనల్ క్రికెట్ అకాడమీ వైద్య బృందం నిశితంగా పరిశీలిస్తోందని సమాచారం. మడమ గాయం నయమైనా, మోకాలిలో స్వల్ప వాపు ఉండటం వల్లే బోర్డర్-గావస్కర్ ట్రోఫీకి అతడ్ని ఎంపిక చేయలేదట. షమీ పూర్తిగా గాయం నుంచి కోలుకుంటే ఇంగ్లండ్?తో జరిగే వన్డే సిరీస్, ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ కోసం ఎంపిక చేసే జట్టులో అతడికి చోటు దక్కనున్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా, జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్?సీఏ) వైద్య బృందం నిశిత పరిశీలనలో షమీ ఉన్నాడు. షమీతో నిత్యం ఒక ఎన్?సీఏ ఫిజియో లేదా ట్రైనర్ ఉంటున్నారట. రాజ్?కోట్?లో జరిగిన సయ్యద్ ముష్తాక్ అలీ ట్రోఫీలో ఆడినప్పుడు కూడా షమీతో ఫిజియో వెళ్లారట. ఇంగ్లండ్ తో జరిగే వన్డేలు, టీ20 సిరీస్, ఛాంపియన్స్ ట్రోఫీకి జట్టును ఎంపిక చేయడానికి జనవరి 12న బీసీసీఐ సెలక్షన్ కమిటీ సమావేశం కానుంది. జనవరి 22- ఫిబ్రవరి 2 వరకు ఇంగ్లాండ్?తో భారత్ 5 టీ20లు ఆడనుంది. ఆ తర్వాత 3 వన్డేలు ఆడనుంది. టీమ్?ఇండియా స్టార్ పేసర్ మహ్మద్ షమీ దాదాపు 417 రోజులుగా అంతర్జాతీయ క్రికెట్?కు దూరంగా ఉన్నాడు. చివరిగా వన్డే వరల్డ్?కప్ 2023లో ఆడాడు. మెగా టోర్నీలో చీలమండ గాయమవ్వడం వల్ల లండన్ వెళ్లి శస్త్రచికిత్స చేయించుకున్నాడు. ఆ తర్వాత కోలుకొని ఫిట్ నెస్ సాధించి దేశవాళీ క్రికెట్ ఆడటం మొదలుపెట్టాడు.

# అన్ని ఫార్మాట్లలో బుమ్రానే బెస్ట్

- ఆసీస్ మాజీ కెప్టెన్ క్లార్క్ ప్రశంసలు



బోర్డర్- గావస్కర్ ట్రోఫీని భారత్ చేజార్చుకున్నప్పటికీ, టీమ్?ఇండియా పేసర్ జస్ప్రీత్? బుమ్రా అద్భుత సూపర్ పెర్ఫామెన్స్?తో ఆకట్టుకున్నాడు. ఈ సిరీస్?లో మొత్తం 32 వికెట్లు తీసి 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్'గా నిలిచిన అతడిపై సర్వత్రా ప్రశంసలు కురుస్తున్నాయి. ఈ క్రమంలో ఆసీస్ మాజీ కెప్టెన్ మైఖేల్ క్లార్క్ కూడా బుమ్రాపై ప్రశంసలు కురిపించాడు. అన్ని ఫార్మాట్లలో అత్యుత్తమ బౌలర్ బుమ్రా అని కొనియాడాడు. బోర్డర్- గావస్కర్ ట్రోఫీ ముగిసిన తర్వాత బుమ్రా పెర్ఫామెన్స్ గురించి తాను ఆలోచించానని క్లార్క్ తెలిపాడు. అన్ని ఫార్మాట్లలో బుమ్రానే అత్యుత్తమ బౌలర్ అని అభిప్రాయపడ్డాడు. "చాలా మంది గొప్ప ఫాస్ట్ బౌలర్లు నాకు తెలుసు. గ్లెన్ మెక్‌గ్రాత్, ఆంబ్రోస్ లాంటి వారు ఉన్నా, వారు టీ20 ఫార్మాట్లో ఆడలేదు. అందుకే నేను బుమ్రా పేరు చెబుతున్నాను. ఎలాంటి పరిస్థితుల్లోనైనా, ఎలాంటి ఫార్మాటైనా బుమ్రా అదరగొడతాడు. అదే అతడిని గొప్ప బౌలర్‌గా మార్చింది. బుమ్రా జట్టులో ఉంటే సిడ్నీ టెస్టు భారత్ గెలుస్తుందని నేను అనుకున్నాను. టీమ్ఇండియాలోని ఇతర బౌలర్ల కంటే బుమ్రా చాలా మెరుగ్గా ఉన్నాడు." అని క్లార్క్ బుమ్రా ప్రశంసలతో ముంచెత్తాడు. బుమ్రాపై ఆసీస్ మాజీ కెప్టెన్ ఆరోన్ ఫించ్ సైతం ప్రశంసలు కురిపించాడు. బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో భాగంగా జరిగిన సిడ్నీ టెస్టులో ఆస్ట్రేలియా రెండో ఇన్నింగ్స్ లో గాయం కారణంగా బుమ్రా మైదానంలోకి దిగలేదు. ఒకవేళ అతడు బౌలింగ్ చేసి ఉంటే పరిస్థితి ఇంకోలా ఉండేదని ఫించ్ అభిప్రాయపడ్డాడు. 'సిడ్నీ టెస్ట్ చివరి ఇన్నింగ్స్ లో బుమ్రా బౌలింగ్ చేసి ఉంటే ఆస్ట్రేలియా పరిస్థితి ఎలా ఉండేది? ఆసీస్ గెలిచింది కానీ, పరిస్థితి అనుకున్నదానికంటే క్లిష్టంగా మారేది" అని ఫించ్ పేర్కొన్నాడు. బోర్డర్-గావస్కర్ ట్రోఫీలో భారత పేసర్ 5 టెస్టుల్లో 32 వికెట్లు తీశాడు. దీంతో అతడిని 'ప్లేయర్ ఆఫ్ ది సిరీస్' అవార్డు దక్కింది. అలాగే రెండు టెస్టులకు టీమ్?కు సారథ్యం వహించిన బుమ్రా ఒక గెలుపును జట్టుకు అందించాడు. ఈ క్రమంలో బుమ్రా బౌలింగ్?తో పాటు కెప్టెన్సీపై కూడా పలువురు ప్రశంసలు కురిపించారు. కాగా, బోర్డర్- గావస్కర్ ట్రోఫీని 1-3 తేడాతో భారత్ చేజార్చుకుంది.


Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI. Title-Code:- TELTEL12333,** Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**